ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

నవతెలంగాణ-నాంపల్లి



మండల కేంద్రంలోని గ్రంథాలయం ముందు కరెంటు తీగలు అతి తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాదకరంగా మారి వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం ప్రమాదకరంగా కరెంటు తీగలు ఉన్న ప్రదేశంలో గ్రామస్తులు టీ.సుదర్శనచారి, ఎండీ.ఖాదర్, ఎస్కే.జానీలతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కరెంటు వైర్లు చాలా తక్కువ ఎత్తులో ఉండటంతో ఏవైనా ఎత్తైన వాహనాలు వెళ్లినప్పుడు కరెంటు తీగలు తెగి ప్రమాదం జరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎత్తైన స్తంభాలను వేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చింతపల్లి



ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన 50మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో ప్రతి గ్రామం ఆదర్శంగా మారిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూపాలుని పాలనలో... నల్లగొండ ఇలాఖా



- 20 ఏండ్లలో మునిపెన్నడూ చూడని ప్రగతి
- ఆయన సంకల్పానికి ప్రతీకలెన్నో
- నా భూతో నా భవిష్యత్ అనిపించేలా ఐటీ హబ్
- ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా రోడ్ల విస్తరణ
- ఎల్ఈడీ వెలుగులతో కాంతులీనుతున్న పట్టణం
- ఆహ్లాదాన్ని పంచే పార్కులు, అందమైన జంక్షన్లు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండకే మకుటాయమానంగా షోబిల్లుతున్న ఐటీ హబ్. విశాలమైన రోడ్లు, పట్టణంలో ఏర్పాటు చేసిన జంక్షన్లు.. ఆహ్లాదాన్ని పంచే పార్కులు.. ఇంటిగ్రేటెడ్ మార్కెట్.. మిషన్ భగీరథ తో ఇంటింటికి త్రాగునీరు.. నా బుతో నా భవిష్యతి అన్న విధంగా తీర్చిదిద్దిన ఐటి హబ్. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా నల్లగొండ మునిపెన్నడు చూడనిది.. చూస్తానని ఊహించనిది. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సంకల్ప సిద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. ఆయన సంకల్ప ప్రతీకకు గుర్తుగా నల్లగొండ పట్టణం, తోపాటు నియోజకవర్గ అభ్యున్నతిగా చెప్పవచ్చు. కొందరు అనుకుంటారు.. ఇంకొందరు అనుకున్న పనిని ప్రారంభిస్తారు.మరికొందరు పనిని మొదట్లోనే ఆపివేస్తారు. కానీ ప్రారంభించిన పనిని పూర్తి చేయడం అతి



కొద్ది మందికే సాధ్యం. ఆ కొద్దిమందిలో ఒకరు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి. ఒక పనిని సంకల్పించడం ఆ పనిని తపస్సుతో భావించి పూర్తి చేయడం భూపాలుని నైజం. ఎన్ని కష్టాలు ఎదురైనా.. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా.. ఎవరు అడ్డుపడిన చేపట్టిన పనిని విక్రమార్కునిలా పూర్తి చేసే దాకా వదిలిపెట్టడు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి. అందుకు ఉదాహరణలు కోకొల్లలు. ఎమ్మెల్యే సంకల్ప సిద్ధిని చాటిచెపే ఉదాంతాలలో తాజాగట్టమే నల్లగొండలోని ఐటీ హబ్ నిర్మాణం. ఐటీ ఉద్యోగుల కలలను నిజం చేస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్మితమైన ఐటీ సౌదం ఎమ్మెల్యే విజన్‌ను చాటి చెబుతోంది. శంకుస్థాపన చేసిన ఏడాదిలోనే పూర్తి చేయించిన ఘనత ఆయనది. ఐటి హబ్ నిర్మాణమే కాకుండా నల్లగొండ పట్టణంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కరోనా లాంటి విపత్తులు, నల్లగొండ పట్టణంలోని ప్రతిపక్షాలు, సొంత పార్టీలోని ప్రత్యర్థులు అడుగడుగునా అడ్డుపడిన ఎక్కడా తలవంచకుండా నల్లగొండ అభివృద్ధికి పాటుపడి ప్రజల కలను సాకారం చేశారు. నల్లగొండ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాడు.

తాను సంకల్పించాడు అంటే జరిగి తీరాల్సిందేనని నిరూపించాడు. సంకల్పం ఎంత గొప్ప కార్యం అయినా సాధించేలా చేస్తుంది. అందుకు ఉదాహరణగా నిలిచే వారిలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఒక్కరేనని చెప్పక తప్పదు. ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకంతోనే ప్రణాళికలు సిద్ధం చేసి తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌ని మెప్పించి.. నిధులను తెప్పించి..అభివృద్ధి చేయించి నల్లగొండ అభివృద్ధికి తొలి ఆద్యుడై నిలిచాడు. గతంలో ఎంతో మంది పాలకులు పరిపాలన చేసిన నల్లగొండ పట్టణ దశ మారలేదు. గోస తీరలేదు. కానీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌ని పాలనలో నల్లగొండ ఇలాఖ రూపుమారి సరికొత్త నగరంగా రూపుదిద్దుకుంది. భూపాలుని ప్రజల గుండెల్లో నిలిపింది.

ప్రారంభోత్సవాలు...

114.60 కోట్లతో క్లాక్ టవర్ నుండి మర్రిగూడ జంక్షన్ వరకు నిర్మించిన రోడ్డును, 8 కోట్ల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, 90 కోట్లతో నిర్మించిన ఐటీ టవర్, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో 1.15 కోట్లతో నిర్మించిన నిరాశ్రయుల భవనం, బస్టాండ్ సర్కిల్ లో 40 లక్షలతో నిర్మించిన సుభాష్ చంద్రబోస్ జంక్షన్, కోటి రూపాయలతో నిర్మించిన డీఈఓ ఆఫీస్ పక్కన గల రైతుబజార్, 50 లక్షల రూపాయలతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జంక్షన్, ఎన్జీ కళాశాల ముందు వీధి వ్యాపారుల కోసం ఏర్పాటుచేసిన షాపులను ప్రారంభిస్తారు.

శంకుస్థాపనలు...

నల్లగొండ పట్టణంలో 8 పనులకు మంచి శంకుస్థాపన చేయనున్నారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో అన్ని పనులకు ఓకే కేంద్రం వద్ద శంకుస్థాపనలు చేసున్నారు. 45 కోట్ల రూపాయలతో మర్రిగూడ జంక్షన్ ఫ్లై ఓవర్ కు శంకుస్థాపన, 91 కోట్లతో నిర్మించిన కళాభారతి, 140 కోట్లతో నిర్మించిన ఉదయసముద్రం 57 కోట్లతో అమృత్ 2.0 పనులు, 216 కోట్ల రూపాయలతో యుజిడి పనులు, 12 కోట్లతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, రీజనల్ ఆఫీస్, 55 కోట్లతో పట్టణ లోని వివిధ వార్డులలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు, అదేవిధంగా 36 కోట్లతో ఎన్జీ కళాశాలలో అదనపు తరగతి గదుల భవనాలు, పచ్చల సోమేశ్వరాలయం ఛాయా సోమేశ్వరాలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

మరోసారి గులాబీ జెండా ఎగరవేయాలి..

కేటీఆర్ పర్యటన కు శర వేగంగా జరుగుతున్న ఏర్పాట్లు, అభివృద్ధి పనులను నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ నల్గొండ పట్టణంలో కేటీఆర్ శంఖు స్థాపన, ప్రారంభం చేయనున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఆదివారం పర్యవేక్షించారు. మర్రి గూడ బైపాస్ జంక్షన్, ఐటి హబ్, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్, ఎన్జీ కళాశాలలో పనులు పరిశీలించి నిర్వహించే కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల



భూపాల్ రెడ్డి మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు 1300 నుండి 1400 కోట్లతో నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.అన్ని పనులు కూడా సంవత్సరం నుండి రెండు సంవత్సరం లలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మరొకసారి నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి సేవకునిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో నల్లగొండ నియోజకవర్గం లోని గ్రామాలను పట్టణాలుగా.. పట్టణంగా ఉన్న నల్లగొండలో సిటీగా మార్చి అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకు వెళ్తానని తెలిపారు.నేడు మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్జీ కళాశాలలో ప్రగతి నివేదన సభ నిర్వహిస్తామని తెలిపారు.ఈ సభ లో నల్గొండ అభివృద్ధిని కాంక్షించే యువత,మేధావులు,ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ...

రాష్ట్ర పురపాలన, పట్టణ అభివృద్ధి, ఐటీ.శాఖ మంత్రి కేటీ. రామారావు నల్లగొండ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కేటీ రామారావు పర్యటనకు సంబంధించి 12 వ బెటాలియన్‌లో హెలిప్యాడ్ ఏర్పాట్లు, ఐటీ టవర్ ప్రారంభ ఏర్పాట్లు, చేనేత మగ్గాల పంపిణీ సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభ ఏర్పాట్లు,క్లాక్ టవర్ వద్ద పలు కార్యక్రమాల శంకుస్థాపనలు పరిశీలించి ఏర్పాట్లుపై అధికారులకు సూచనలు చేశారు. ట్రాఫిక్,బందోబస్తు ఏర్పాట్లుపై డీఎస్పీకి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ ద్వారక్, టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్, అధికారులు ఉన్నారు.

మోడీ మొండిచెయ్యి చూపడంలో సిద్ధహస్తుడు

- ఉత్త చేతులతో ఎన్నిసార్లు తిరిగినా లాభం లేదు
- వారంతా ఆశల పల్లకిలో ఊహ లోకంలో విహరిస్తారు
- కేసీఆర్ చొరవతోనే నల్లగొండలో అభివృద్ధి
- విలేకర్ల సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రధాని నరేంద్ర మోడీ మొండి చెయ్యి చూపడంలో సిద్ధహస్తుడని తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి తెలంగాణకు మొండి చేయి చూపి తిరిగి వెళ్లడం పరిపాటిగా మారిందని, తెలంగాణపై ప్రధాని మోడీ మొదటి నుండి కపటి ప్రేమను చూపిస్తున్నారని విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజనలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపించారు. తాజాగా పాలమూరు జిల్లా పర్యటనకు మోడీ వస్తున్నారని మళ్లీ అదే మొండి చేయి చూపి తెలంగాణపై అక్కసు వెళ్ళగక్కి తిరిగి వెళ్ళటం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేటి వరకు మిషన్ కాకతీయ పథకం కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎంత సేపు తెలంగాణపై అక్కసు వెళ్లగకడమే పనిగా మారిందన్నారు. మోడీ రాష్ట్రంలో ఎన్నిసార్లు పర్యటన చేసిన తెలంగాణకు ఒరిగిందేమీ లేదని తెలిపారు. ఇప్పటికైనా కనీసం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి ప్రజల విశ్వాసనీయతకు ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వ మీద ఆరోపణలు చేస్తున్నారని, ఎవరు రాళ్ల వేయడం లేదని ఆమె మాత్రం పదేపదే ఆవేదన పడుతున్నారని సదరు ఆవేదనకు అర్థం ఏమిటో ఎవరికి తెలియడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నల్లగొండ జిల్లాలో ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందని వివరించారు. ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నల్లగొండలో పర్యటిస్తున్నారని ఐటి హబ్‌తో పాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ వల్లనే నల్లగొండ జిల్లా కేంద్రం అందమైన నగరంగా రూపు దిద్దుకుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల తరపు నుండి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకుల మాటలకు అర్థం ఉండదని, వారంతా ఆశల పల్లకిలో.. ఊహ లోకంలో విహరిస్తూ ఉంటారని విమర్శించారు. ఏదైనా భ్రమించింది అంటే అది వారికి మతిభ్రమించడమే అన్నారు.

ఎంఎస్.స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటు

- వ్యవసాయ రంగంలో స్వామినాథన్ చేసిన సిఫార్సులను అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారత హరిత విప్లవ సారథి, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్(98) మృతికి సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఎంఎస్.స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నల్లగొండ జిల్లా కమిటీ జోహార్లు అర్పించింది. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎంఎస్. స్వామినాథన్ చేసిన సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం ద్వారానే వారికి ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందని చెప్పారు. 1965 నుండి 1985 వరకు భారతదేశంలో హరిత విప్లవాన్ని కొనసాగించి ఆహార ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసిన శాస్త్రవేత్తగా



స్వామినాథన్ పేరొందారని తెలిపారు. 1965లో స్వామినాథన్ ఆధ్వర్యంలో హరిత విప్లవం ప్రారంభించారని గుర్తు చేశారు. వరి, గోధుమల అధికోత్పత్తి వంగడాల వినియోగం ద్వారా విత్తనరంగంలో పెనుమార్పులు తెచ్చారని, భూసంస్కరణల అమలుకు కృషి చేశారని ఆహారధాన్యాల లోటుతో ఉన్న దేశం 1985 నాటికి ఎగుమతుల దేశంగా మారిందని, ఆహారధాన్యాలు ఎగుమతులు చేసే స్థితికి చేరామని గుర్తు చేశారు. హార్టికల్చర్ ఉత్పత్తులు కూడా ఎగుమతులు చేయగలిగామని, 1988లో ఎంఎస్ స్వామినాథన్ పరిశోధనా సంస్థ ప్రారంభించారని పేర్కొన్నారు. స్వామినాథన్ చైర్మెన్‌గా భారత ప్రభుత్వం 2004లో జాతీయ రైతుల కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, వెంటనే కమిషన్ 2006లో నివేదిక సమర్పించారని పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం రైతుల పంటలకు ఉత్పత్తి వ్యయంపై 50శాతం ధర నిర్ణయించాలని, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని సూచించారని చెప్పారు. కార్పొరేట్‌ల లాభాల కోసం బీజేపీ ప్రభుత్వం ఆ నివేదికను తొక్కిపెట్టిందని, వ్యవసాయ రంగంలో నల్లా చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చాలని చూస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చి, దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అహర్నిశలూ కృషి చేసిన శాస్త్రవేత్త స్వామినాథన్‌కు సీపీఐ(ఎం) ఘనమైన నివాళు లర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సిహెచ్. లక్ష్మీనారాయణ, పీ. నర్సిరెడ్డి, గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, ప్రజా సంఘాల నాయకులు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : వ్యవసాయ రంగం రైతు అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో రైతు సంఘం, సీపీఐ(ఎం) చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామినాథన్ సంతాప సభ ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొమ్మరగోని కిరణ్(అడ్వకేట్), అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కేదారి, సత్తమ్మ నాగమణి, తారక, ఏ.సునీత అనంతలక్ష్మి, జ్యోతి, జగదీశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. అంగన్వాడీల సమ్మె ఆదివారం 21 రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత,కల్పించాలన్నారు.పని భారం తగ్గించాలని కోరారు. పెండింగులో ఉన్న అద్దె బకాయిలు, జీతాలు సకాలంలో చెల్లించాలన్నారు. కొత్త యాప్‌లను రద్దు చేయాలని, ప్రజాపతి నిధుల పెత్తనం నివరించాలన్నారు. కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పెయింటర్స్ యూనియన్ బియం.నాయుడు, కోటి రెడ్డి, ఏఐటీయూసి నాయకులు బంటు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ నాయకురాలు బొందు పార్వతి, మల్లీశ్వరి, ప్రమీల, అరుణ, స్వరాజ్యం రాణి తదితరులు పాల్గొన్నారు.

- వ్రాతపూర్వక హామీ కావాలి అప్పుడే సమ్మె విరమిస్తాం
- కేటీఆర్‌ను కలిసేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ కలెక్టరేట్ :మంత్రుల సమక్షంలో ఆదివారం నిర్వహించిన అంగన్వాడీ ఉద్యోగ సంఘాల చర్చల హామీలు రాతపూర్వకంగా ఇచ్చేవరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని



నల్లగొండ కలెక్టరేట్

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సీడీపీఓ ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 21వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్ ఇరువురి సమక్షంలో అంగన్వాడీ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాల నాయకులు ఆదివారం మంత్రి నివాసంలో చర్చలు నిర్వహించినట్టు తెలిపారు. చర్చలలో పీఆర్‌సీలో పరిధిలోకి వచ్చే విధంగా వేతన పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వేతనాలు ఎంత పెంచాల్సి ఉంటుందో మరో మారు చర్చిద్దామన్నారని, వేతన పెంపు ఎంత అని స్పష్టమైన హామీ రాతపూర్వకంగా వచ్చేవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. నేడు నల్లగొండకు వస్తున్న కేటీఆర్‌కు వినతిపత్రం ఇప్పించడం కోసం స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని, లేనిపక్షంలో మంత్రుల పర్యటనలు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీమ్, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్



చండూరు

(సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విజయలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు ప్రమీల, సరిత, సునంద, కల్యాణి, పార్వతి, జ్యోతి, మణిరూప, రత్నమాల, భారతి, సముద్రమ్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఆదివారం మంత్రుల సమక్షంలో జరిగిన అంగన్వాడీ ఉద్యోగ సంఘాల చర్చల హామీలు రాతపూర్వకంగా ఇచ్చేవరకు సమ్మె యధావిధిగ కొనసాగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు నిర్వహించిన నిరవధిక సమ్మె 21వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొమ్మరగోని కిరణ్(అడ్వకేట్), తెలంగాణ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకులు కే దారి, నాగమణి, సత్తమ్మ,తారక, మునిషా, రాజేశ్వరి, పార్వతమ్మ, భాగ్యమ్మ, సుజాన, అనంతలక్ష్మి,, వెంకటమ్మ, మంగ, కలమ్మ, ఉషారాణి, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలంటూ ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగులు 21వ రోజు, ఆశా వర్కర్లు 7వ రోజు సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. సమ్మెలో భాగంగా ఆశా వర్కర్లు కళ్ళకు గంతలు కట్టుకొని ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల సంఘం మండల నాయకులు రజిత, శోభారాణి, సువర్ణ, విజయలక్ష్మి లక్ష్మి ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ జంపాల వసంత, సుజాత, పద్మ, సైదాబీ, విజయమ్మ, తబిత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్‌కు కనీస వేతనమివ్వాలి

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ

వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ కు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు 7 వ రోజు ఆదివారం సమ్మెలో. కళ్ళకు గంతలు కట్టి నిరసన వేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నాగటి నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు బిజిలి లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శైలు, చిట్టి ,విమల ,విజయ, లలిత, అంజమ్మ, మంజుల, వెంకటమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఆశా కార్యకర్తల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా నాంపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆదివారం ఏడవ రోజు కళ్లకు గంతలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత, ప్రధాన కార్యదర్శి దేపావత్ సునీత, జిల్లా కమిటీ సభ్యులు కోరే లలిత, మమత, యాదమ్మ, శోభ, అలివేలు, రజిత, లక్ష్మమ్మ, జ్యోతి, విజయలక్ష్మి, ధనమ్మ, రాధిక, చేన్నమ్మ, శంకరమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : ఆశ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించి అర్హులైన వారిని సెకండ్ ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు టీ.పార్వతమ్మ, పులమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఆశ వర్కర్స్ ఆధ్వర్యంలో తిప్పర్తిలో ఏడవరోజు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దనమ్మ, నిర్మల, బిక్షవమ్మ, ఎల్లమ్మ, మల్లేశ్వరి, దుర్గా వసంత శైలజ,రేణుక, పుష్ప విజయ, నాగమ్మ, రాజేశ్వరి, నీలమ్మ సైదమ్మ వెంకటమ్మ జ్యోతి, పద్మ, చంద్రకళ, రుద్రమ్మ, సుజాత, యాదమ్మ వసంత, సువర్ణ, సునీత, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-మిర్యాలగూడ

రెండు నెలల లోపే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వేములపల్లి మండలంలోని భవాని తాపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు 50 కుటుంబాలు ఆదివారం స్థానిక రాజీవ్ భవన్‌లో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ కార్డులకు ప్రజలు విశ్వసించి ఆకర్షితులై పార్టీలో చేరుకున్నట్టు తెలిపారు. కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, ఎల్లారెడ్డి, పుట్టల శ్రీనివాస్, హాజీ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం | అక్టోబర్ 02. 2023 | www.navatelangana.com

ఓటు పరిశీలన కేంద్రాలు ఏర్పాటు

• కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నియోజక వర్గాల వారీగా ఓటరు తన ఓటు ను పరిశీలన (చెక్ యువర్ ఓట్) చేసుకునేందుకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అన్ని తహసీల్దార్ కార్యాలయాలు , రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలు అలాగే కలెక్టరేట్ లో ఎన్నికల విభాగం ఆధ్వర్యంలో ఓటు పరిశీలన కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్. వెంకట్రావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఓటరులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-తుంగతుర్తి

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర శాఖ ఆమోదం మేరకు గుజ్జ భాస్కర్‌ను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఆయన ఎన్నిక పట్ల ఆ సంఘం మండలఅధ్యక్షులు ఎర్ర హరికిషన్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుజ్జ భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, రామలింగారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





నేడు జిల్లాకు మంత్రి కేటీఆర్ రాక

• రూ.517 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి
• 804 మంది లబ్దిదారులకు 'డబుల్' ఇళ్లు పంపిణీ
• పలు అభివృద్ధి పనులకు అంకురార్పన
• ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ సోమవారం సూర్యాపేటకు రానున్నారు. ఉదయం 11:00 గంటలకు హెలికాప్టర్ ద్వారా ఎస్వీ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకోనున్న కేటీఆర్ 11:15 నిమిషాలకు పాత కలెక్టరేట్ భవనంలో ఐటీహబ్‌ను ప్రారంభిస్తారు. అనంతరం 11:45 గంటలకు రూ.118 కోట్లతో నిర్మించిన ఎస్టీపీ ప్లాంట్ ను, పట్టణ ప్రగతిలో భాగంగా రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను, మహిళా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. అక్కడే ఎఫ్ఎస్టీపీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం రూ.316 కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రయినేజీపనులకు, రూ.4.5కోట్లతో మున్సిపాలిటీ విలీన గ్రామాలకు వాటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించనున్న ధోబిఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం, మున్సిపాలిటీలోని పలు వార్డులలో ప్యాకేజీ వన్ ,ప్యాకేజీ టు కింద సిసి , డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు.12 గంటలకు కొత్త బస్టాండ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వరకు ర్యాలీగా వెళ్లి పట్టణానికి చెందిన 804 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలను పంపిణీ చేస్తారు.ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కేటీఆర్ రాక సందర్భంగా సూర్యాపేట పట్టణం అంతా గులాబీమంగా మారింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అండర్ గ్రౌండ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలతో దోమలరహిత పట్టణంగా సూర్యాపేట మారనుంది.



వైద్యసేవలు అందుబాటులోకి రావడం అభినందనీయం

• ఎమ్మెల్యేలు బొల్లం, శానంపూడి


నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో వైష్ణవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటుచేసి అత్యధునిక వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని వెలిశాల వారి వీధి చల్లప్రకాష్ బిల్డింగ్ డాక్టర్ సురేష్ అర్థో హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను వారు ప్రారంభించి మాట్లాడారు.వైద్యశాలలో అందుబాటులో ఉన్న సేవలను వారు వైద్యులను అడిగి తెలుసుకుని అభినందించారు.అనంతరం వైద్యశాల డాక్టర్ అభిరామ్ మాట్లాడుతూ తమ వైద్యశాలలో పట్టణంలోనే మొట్టమొదటిసారిగా అత్యధునిక లేజర్ పరికరం ద్వారా వెరికోస్,వేన్స్, పైల్స్, ఫిషర్ ఫిస్టులాలకు శస్త్ర చికిత్సలు చేయడమే కాకుండా కుట్లు, కోత లేకుండా లాప్రోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు.24 గంటలు అత్యాధునిక ఐసీయూ , వెంటిలేటర్ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు, నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ నక్క రాముడు, ప్రధానసలహాదారులు చల్లప్రకాష్, డాక్టర్ ఎంగలవైష్ణవి, డాక్టర్ జబీనా, పట్టణప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

ఇళ్ల దరఖాస్తు గడువుతేదీ పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని రామస్వామి గట్టువద్ద ఉన్న ఇండ్లు పేదలకు ఇస్తామని ఈనెల 4 లోపుదరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రకటన విడుదల చేయడం సరికాదని, ఇంకా గడువు తేదీ పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒకట్రెండు తేదీలు సెలవులు రావడం ఒక్కరోజులో దరఖాస్తు చేసుకోవడం సాధ్యం కాదని,వెంటనే దరఖాస్తు తేదీ పెంచాలని కోరారు.రామస్వామి గట్టు వద్ద 2700 ఇళ్ల నిర్మాణం జరిగిందని, అవి అసంపూర్తిగా ఉన్నాయ న్నారు.ప్రస్తుతం కేవలం 1000 ఇళ్లు మాత్రమే పంచుతా మంటున్నారని పేర్కొన్నారు. పట్టణంలో 4000 మందికి పైగా ఇళ్ళు, స్థలాలు లేని పేదలు ఉన్నారని తెలిపారు.ప్రభుత్వం గృహలక్ష్మీ కింద ఇస్తానన్న ఇళ్ల దరఖాస్తుల పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు.



ఇప్పటికే పలుమార్లు పేద ప్రజలు చేసుకున్న దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్‌లో ఫీడ్ చేసి ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించకుండా మళ్లీ దరఖాస్తు చేసుకోవానడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.సెప్టెంబర్ 30న తహసీల్దార్ ప్రకటన విడుదల చేసి ఈనెల 4వ తేదీ చివరి తేదీ అనడం సరికాదన్నారు.10వ తేదీ వరకు గడువు పెంచాలని కోరారు.ఈసమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి,నర్సింగ్ లింగమ్మ,గొర్రెలుమేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ,శాఖ కార్యదర్శి రేపాకుల వీరాస్వామి,రేపాకుల వెంకన్న ,ఇందిరాల పుల్లయ్య,లిక్కి రాజు పాల్గొన్నారు.

దేవాలయానికి రూ.1,00,016 విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలాపరిధిలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి అదే గ్రామ ఆవాసం అనిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి లలితమ్మ దంపతులు రూ.1,00,016 విరాళంగా ఆలయ కమిటీ చైర్మెన్ సర్పంచ్ బొల్లక బొబ్బయ్యకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో దాతల సహకారంతో దేవాలయం నిర్మించడం అభినందనీయమని, నూతన దేవాలయానికి గ్రామంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పల్లె సైదులు, వీరబోయిన సైదులు, సోమయ్య దేవయ్య అంజయ్య రాజేష్ అన్న యువసేన సభ్యులు నవీన్, సందీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి సరిపడా విద్యుత్ఇవ్వాలి

• ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి
• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

వ్యవసాయానికి సరిపడా విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం



విఫలమైందని, సరిపడా విద్యుత్‌ను సరఫరా చేయాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు.ఆదివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్‌ను అందించాల్సిన ప్రభుత్వం సక్రమంగా సరఫరా చేయకపోవడంతో రైతులు వేసిన వరి పంటపొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి సరిపడా విద్యుత్ అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీసీ రుణాలు, దళితబంధు, మైనార్టీ రుణాలు అర్హులైన పేదలకు ఇవ్వకుండా అర్హత లేని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వడంలో అర్థం లేదన్నారు.అక్రమార్కులకు సంక్షేమపథకాలందిస్తే రానున్న రోజుల్లో అధికార బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రైతాంగం రుణమాఫీ చేస్తున్నామని గొప్పలు చెబుతున్నా నేటికీ పూర్తిస్థాయిలో మాఫీ కాలేదన్నారు. ప్రభుత్వానికి రైతాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు నెల రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా, కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.వెంటనే వివిధ రంగాల కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు, ధీరావత్ రవినాయక్, మట్టిపల్లి సైదులు,కోటగోపి, చెరుకు ఏకలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కొండంత అండ గాలి వెంకటయ్య

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కార్మికులకు అండగా నిలిచిన గాలి వెంకటయ్య మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సూర్యాపేట ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ సీనియర్ నాయకులు గాలి వెంకటయ్య సంతాపసభలో ఆయన మాట్లాడారు.పట్టణంలో రిక్షా కార్మికుల హక్కుల సాధన కోసం గాలి వెంకటయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు.చని పోయేంత వరకు నీతిగా, నిజాయతీగా నిడారంబర జీవితాన్ని గడిపారని కొనియాడారు. ఎంతోమంది పుట్టడం గిట్టడం జరుగుతుందని, కొద్దిమంది మాత్రమే చనిపోయిన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వారే కమ్యూనిస్టులని అన్నారు.కార్మికుల సమస్యలపై నిరంతరం గలమెత్తేది కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఆటుపోట్లు వచ్చినా కడ వరకు కష్టజీవుల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు.ఓట్లు సీట్లు రాకున్నా ప్రజా సమస్యలే ఎజెండాగా పోరాడేది కమ్యూనిస్టులేనని తెలిపారు. గాలి వెంకటయ్య చూపిన మార్గంలో ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కష్ట జీవుల రాజ్యం కోసం కృషి చేసినప్పుడే గాలి వెంకటయ్య లాంటి అనేకమంది అమర వీరులకు నివాళులర్పించిన వారమవుతామన్నారు.సీపీఐ జిల్లా నాయకులు దంతాల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లావుల రాములు, మాజీ మున్సిపల్ చైర్మెన్



జుట్టుకొండ సత్యనారాయణ,ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరినర్సయ్య, సీపీఐఎంఎల్ రామచంద్రన్‌వర్గం రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి అంతయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్దన్, బాణాల విజయ్‌కుమార్, మట్టిపల్లి సైదులు, జిల్లాపల్లి నర్సింహారావు, ఖమ్మంపాటి రాము, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఎన్నికల కమిషన్ పోస్టల్‌బ్యాలెట్ అవకాశం

• 1201 పోలింగ్ కేంద్రాలకు రాంపుల ఏర్పాటు • కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

80 ఏండ్లు దాటిన వృద్ధులకు ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిందని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఎన్నికల అధికారులే ఇంటికి వచ్చి బ్యాలెట్ బాక్స్ లో వేసే విధంగా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అయోవృద్ధులు పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వాహన ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు .జిల్లాలోని 1 2 01 పోలింగ్ కేంద్రాలలో వృద్ధుల కోసం ర్యాంపుల ఏర్పాటు, ఓటర్ల నిష్పత్తి ప్రకారం వీల్ చైర్ల ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై ఓయోవృద్ధులందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి గురువారం వయోవృద్ధులకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించనున్నారని వయోవృద్ధులందరూ ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. వయోవృద్ధులు తమ సమస్యలను మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ఆర్డీవోలు, జిల్లా అప్పిలేటివ్ ట్రిబ్యునల్ కలెక్టర్ ద్వారా వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తమ సమస్యలపై వయోవృద్ధులు నేరుగా కార్యాలయంలో కలవచ్చని తెలిపారు. నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందే వరకు జలసాధన ఉద్యమం నడిపించి అందరినీ కాపాడిన బుచ్చెర్ల సత్యనారాయణను డిస్టిక్ ఎలక్షన్ బాండ్ అంబాసిడర్‌గా నియమించామన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎలక్షన్ బాండ్ అంబాసిడర్ బుచ్చెర్ల సత్యనారాయణ,డిస్టిక్ ఎలక్షన్ ఐకాన్ సీహెచ్.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు విలువను



ఓటు వల్ల ఉపయోగాలను వారికి వివరించారు.ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఈఓ అశోక్‌కుమార్,ఎంపీడీఓ శ్రీనివాస్,వయోవృద్ధుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రామచంద్రారెడ్డి,జి.విద్యాసాగర్ ఎస్ఏ హమీద్‌ఖాన్, వీరయ్య, అధికారులు, వయోవృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణులు, రైతుల కష్టాలను గుర్తించిన నేత కేసీఆర్

• సమాజం మంచి పద్ధతుల్లో ఉండడానికి ఆధ్యాత్మికత అవసరం
• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

2014 కు ముందు పాలించిన పాలకుల హయాంలో నిరాదారణకు గురైన బ్రాహ్మణులను రైతులను గుర్తించింది ముఖ్యమంత్రి కేసీఆరే అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. దురాజ్‌పల్లి సమీపంలో రూ 2.50 కోట్లతో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదనాన్ని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన చేసిన సభలో మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ, బ్రాహ్మణ సమాజ సంక్షేమాన్ని కాంక్షిస్తూ వారికోసం ఒక కేంద్రం ఏర్పాటు కావడం దేశంలోనే గోపనపల్లి తరువాత సూర్యాపేటదే తర్వాతి స్థానమన్నారు.అన్ని రంగాల మాదిరే బ్రాహ్మణ సంక్షేమంలోనూ తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పేదరికం ఎవరి జీవితాల్లో ఉన్నా వారిని ఆదు కోవాలనే మానవీయ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు.



తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ను ఏర్పాటు చేసి,రూ.100 కోట్ల నిధులను కేటాయిస్తుందన్నారు. ఆధ్యా త్మికత నిలబెట్టిన గొప్పతనం బ్రాహ్మణ సమాజానిదేనన్నారు.సమాజం మంచి పద్ధతుల్లో ఉండాలంటే ఆధ్యాత్మికత ఎంతో అవసరం అన్నారు. 2014 కు ముందు ఆకలి కేకలతో అల్లాడుతున్న తెలంగాణ రాష్ట్రం నుండి ఆకలి కేకలను పారద్రోలిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. బ్రాహ్మణ సమాజమంతా విప్రహిత బ్రాహ్మణ సదన్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో తోటి వారి కోసం ఖరీదైన ఎకరం భూమిని బ్రాహ్మణ సదనం భవనానికి ఇచ్చిన డాక్టర్ రామయ్య కుటుంబ సభ్యులు సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు సూర్యాపేట నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌లో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. అర్చక ఉద్యోగులకు అత్యుత్తమైన వేతనం వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బ్రాహ్మణ పరిషత్ చైర్మెన్,ప్రభుత్వ సలహాదారులు కేవీ.రమణాచారి, బ్రాహ్మణ పరిషత్ సభ్యులు సముద్రాల వేణుగోపాలచారి, సీఎం కేసీఆర్ చీఫ్ పీఆర్ఓ, బ్రాహ్మణ పరిషత్ వైస్‌చైర్మెన్ జ్వాలా నర్సింహారావు, కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించాలి

నవతెలంగాణ-మునగాల

విద్య, ఉపాధి అవకాశాల కోసం నేటి యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండ లు పిలు పు నిచ్చారు.సంఘం మండల మహాసభ ఆదివారం రఘునాథం స్మారక భవనం లో నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు క ల్పించాలని లేదా వారికి నిరుద్యోగ భృతి అయినా చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఏఐవైఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్ష ఉపాధ్యక్షులుగా గుండగాని శ్రీను,అనంతుల మధు, ప్రధాన కార్యదర్శి సట్టు రాము, సహాయకార్యదర్శి కాశిని నరేష్‌తో పాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులతో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్,సీహెచ్. సీతారాం, ఏఐవైఎఫ్ నాయకులు శివ, వినయ్,నరేందర్,నరేష్, ప్రణయ్, అనిల్, ఉమేష్, నందు,గోపి మధు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ శివారులో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.ఎస్సై విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం..చివ్వెంల మండలం జగన్‌తండాకు చెందిన ధరావత్ వీర, పద్మల పెద్ద కుమారుడు పవన్ (23) తన ద్విచక్ర వాహనంపై సూర్యాపేటలో ఉన్న తన చిన్నమ్మ వద్దకు వెళ్తున్నాడు.ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని గమనించకపోవడంతో లారీని ఢీకొని పవన్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లాకేంద్రాల్లోని జనరల్ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వెంకటేశ్వర స్వామి ఆలయానికి మహర్దశ

• దేవాలయ పునరుద్ధరణ పనులకు రూ.5 కోట్లు విడుదల
• తన తరపున రూ.40 లక్షలు ప్రకటించిన మంత్రి జగదీశ్‌రెడ్డి
• ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో అత్యంత ప్రాశస్త్యం పొందిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి మహర్దశ పట్టనుంది.సుమారు 12 కోట్ల అంచనా వ్యయం తో ఆలయ అభివృద్ధి ,విస్తరణ పనులకు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అంకురార్పణ చుట్టిన విషయం తెలిసిందే.కాగా అభివృద్ధి, విస్తరణ పనులకు 2021 , ఆగష్టు 23 న త్రిదండి చినజీయర్ స్వామిని భూమిపూజ చేశారు. కరోనా మహమ్మారి కారణంగా ఆలస్యమైన ఆధునీకరణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి.. కాగా ఆదివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర దేవాలయం లో ఆధునీకరణ పనులను దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మెన్ రమణాచారితో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పరిశీలించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.వెంకటేశ్వర్ల స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు 5 కోట్ల నిదులను విడుదల చేస్తున్నట్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రకటించారు.ఆలయ అభివృద్ధికికి తన వంతుగా రూ.40 లక్షలను మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రకటించారు. దీంతో బ్రాహ్మణులు అంతా కరతాల ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.



బీఎస్పీ సూర్యాపేట అభ్యర్థిగా వట్టెజానయ్యయాదవ్

• బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్
• పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ-సూర్యాపేట

బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట అభ్యర్థిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ పేరును ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. జానయ్య సతీమణి 13 వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్ ముఖ్య అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఆదివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీలో చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బహుజన సమాజానికి, నవనిర్మాణానికి కృషి చేసే పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని తెలిపారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాలు ఎదగడానికి కృషి చేసే ఏకైక పార్టీ అన్నారు.సభ్యత్వం పొందిన 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుకయాదవ్ మాట్లాడుతూ బహుజన వాదానికి సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పథంలో నడపడమే ఏకైక లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టె ఐలమ్మ , సూర్యాపేట బీసీ సెల్ అధ్యక్షుడు కుంభం వెంకన్న, పెన్‌పహాడ్ బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల అంజయ్య , పిల్లలమర్రి శివాలయం చైర్మన్ వల్లాల సైదులు, లింగమంతుల స్వామి దేవస్థానం డైరెక్టర్ చింతపండు జానయ్య, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు మహ్మద్ చాంద్‌పాషా,మాజీ ఎంపీపీ భూక్యా కాంతమ్మ,మాజీ ఎంపీటీసీ ముక్కాల పద్మ,మాజీ వార్డు సభ్యులు ముక్కాల లింగయ్య, గొర్రెల పెంపక సంఘం అధ్యక్షుడు పెద్దబోయిన జానకిరాములు, రైతు వేదిక కమిటీ కోఆర్డినేటర్ లింగాల సైదులు, 13వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు రాగం చిన్నలింగయ్య, టీఎస్‌డీపీ టౌన్ అధ్యక్షుడు వల్లాల బుచ్చయ్య, మంటపల్లి వెంకన్న, దాసరి నరేష్‌యాదవ్, పల్లపెల్లి అంజమ్మ నాగలక్ష్మీ పాల్గొన్నారు.

రేపు ఇందిరాపార్క్ వద్ద ధర్నా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

1969 నాటి తొలి దేశ ఉద్యమకారులను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి విశ్వేశ్వరరావు, నాయకులు సీహెచ్.నర్సయ్య, ముత్తునేని వెంకటేశ్వరరావు అన్నారు శనివారం స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.తమ సమస్యల గురించి పలుమార్లు ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా సరైన స్పందన లేదన్నారు అక్టోబర్ 3న సుమారు 600 మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేసి మంత్రులకు, ముఖ్యమంత్రికి మెమోరండం సమర్పిస్తామని తెలిపారు.అర్హులైన ఉద్యమకారులకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని, అదేవిధంగా హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.బస్‌పాసుల నివారణ, ఇతర సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి గురునాథం, పారేపల్లి నర్సింహారావు, కె.శేషగిరి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, విశ్వేశ్వరరావు, వేముల వెంకటేశ్వర్లు, భూపతి గౌరీశంకర్,పి.కోటిరెడ్డి, కామిశెట్టి నందయ్య, నాగేశ్వరరావు,పెండ్యాల నాగేశ్వర్‌రావు, భాగ్యరెడ్డి,మోహన్‌రావు, పొనుగు పాటి వెంకటేశ్వర్లు, కత్రం సీతారాంరెడ్డి, పి.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్త మెనూను రద్దు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల కొత్త మెనూను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల నాలుగో రోజు సమ్మెలో భాగంగా మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతమెనూనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నర్సింగోజు గీత, గురజాల తిరుపతమ్మ, అన్నపూర్ణమ్మ,సాలమ్మ, వెంకట్రామ, శారద, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎల్లావుల సూరమ్మ, పిల్లుట్ల లక్ష్మీ,జక్కుల నాగమణి, సత్యవతి, విశాలాంధ్ర, లక్ష్మీ వరలక్ష్మీ, లక్ష్మీ, పద్మ, సామ్రాజ్యం, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
యాదాద్రి భువనగిరి
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట వయా పెద్దకందుకూర్, యాదగిరిగుట్టకు వెళ్లే బీటి రోడ్డు నిర్మాణానికి 65 లక్షల రూపాయల నిధులు మంజూరికి కృషి చేసిన ప్రభుత్వవిప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్ రెడ్డి చిత్రపటానికి రామాజీపేట, పెద్దకందుకూర్ బిఆర్ఎస్ నాయకులు ఆదివారం, పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, పెద్దకందుకూర్ ఉపసర్పంచ్ మచ్చ లక్ష్మీనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు సీసా రమేష్, మొగిలిపాక రామచందర్, నాయకులు మచ్చ ముత్యాలు, ఆరెస్వామి గౌడ్, వేముల సత్యనారాయణ, తొలుపునూరి సురేందర్, గుండ్లపల్లి నర్సింహులు, ముక్క ఆనందం, సీసా నర్సింహులు, గుండ్లపల్లి సత్యానారాయణ, యూత్ నాయకులు లింగస్వామి, గుండ్లపల్లి రంజిత్, దర్శనం రాజు తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ అండర్14 విభాగంలో విజ్ఞాన్ ఐఐటీ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరి రూరల్



67వ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలలో జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ ఐఐటి క్యాంపస్ విద్యార్థి మడికొండ గణేష్ అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి జోనల్ ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం విజ్ఞాన్ విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి, కరస్పాండెంట్ పగిడాల పురెందర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం గణేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ తమ క్యాంపస్ విద్యార్థి అథ్లెటిక్స్‌లో రాణించడం సంతోషకరమని గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించారని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

కళ్లకు గంతలు కట్టుకొని అంగన్వాడీల నిరసన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. అంగన్వాడీలకు సీఎం కేసీఆర్ రూ.26 వేల నెల జీతం ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీ తో కలపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీ ఉద్యోగ సంఘాలను పిలిచి చర్చలు జలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి. రమేష్ ,సిఐటియు మండల కార్యదర్శి సంఘీ. రాజు , అంగన్వాడి ఉద్యోగ నాయకులు పద్మ, రమ, లక్ష్మి, మంజుల, మనోరమ, అనూష, సరిత, భారతి, నవీన, రేణుక, రత్న, బాలమణి, పుష్పలత, అరుణ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్: అంగన్వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి గందమల్ల మాతయ్యలు అన్నారు. ఆదివారం వారు అంగన్వాడీ సమ్మె శిభిరాన్ని సందర్శించి మాట్లాడారు. అంగన్వాడీల పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాకుమారి, మండలం, పట్టణానికి సంబంధించిన అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ ముందు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం నామకరణ మహోత్సవంతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు స్వప్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, రజిత, గిరెడ్డి పద్మ, నిర్మల, స్వప్న భూలక్ష్మి, భవాని శోభ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేశ్ అన్నారు. ఆదివారం జడ్పీహెచ్ఎస్ ఆలేరు ఎన్‌సీసీ కేడెట్‌లు స్వచ్ఛ భారత్ అభియాన్, స్వచ్ఛ పక్వాడాలో భాగంగా స్వచ్ఛ భారత్ నిర్వహించారు. విద్యార్థులందరు. తమ, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా తమ పట్టణం, తమ రాష్ట్రం, దేశం స్వచ్ఛంగా తయారవుతాయని అన్నారు. శ్రమదానం ద్వారా పాఠశాల మైదానం ఆవరణలో చెత్త చెదారాన్ని తొలగించి మొక్కలకు పాదులు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మంద సోమరాజు, కాడెట్లు, శ్రీ జశ్విని, భాను, ప్రీతి, మానస, హఫీజ్, సంగీత్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు

నవతెలంగాణ-రాజాపేట



ప్రభుత్వం కేటాయిస్తున్న దళిత, బీసి, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలను అర్హులైన వారందరికీ ఇవ్వాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు రాజపేట లో సిపిఎం మండల జనరల్ బాడీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా సంక్షేమ పథకాలను అందజేయడంలో అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలి అని అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలి అని అన్నారు రాజపేట మండలంలో ఇండ్లులేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాజాపేట పట్టణంలో కొత్తగా ఏర్పాటైన కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు యాదగిరిగుట్ట రాజాపేట రోడ్డు అధ్వానంగ తయారయిందాని రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, కటికల రామచంద్రం, పబ్బోజు రాధమ్మ, నర్సిరెడ్డి, డప్పు రాజు, పెంట సత్యం, బిమనపల్లి విజయలక్ష్మి, కృష్ణవేణి, నమిలే పురుషోత్తం, నరసమ్మ పాల్గొన్నారు.

బొల్లెపల్లి పీహెచ్‌సీలో స్వచ్ఛతా హీ సేవా

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లపల్లి సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ గడ్డమీద చంద్రకళ పీరస్వామి, వైద్యాధికారి డాక్టర్ యామిని, శృతి, పర్యవేక్షక సిబ్బంది అరుణ , ప్రఫుల్ల సురేష్ కుమార్ సోమకృష్ణ, అన్వర్ హుస్సేన్, దివ్య పాల్గొన్నగా, తదుపరి వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని క్లినిక్ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరు డ్రైడే నిర్వహించాలని కోరారు.

నేడు కలెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతి

- అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని నేడు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ భాస్కరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు, సిబ్బంది కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.

నేడు జీఎంపీఎస్ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో ఉదయం 11 గంటలకు జీఎంపీఎస్ (గొర్రెల మేకల పెంపకందారుల సంఘం) విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు తెలిపారు. ఆదివారం జిఎంపిఎస్ సమావేశము నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గొర్రెలు, దాణా పంపిణీ, గొర్రెల భీమా పథకం, జీవాలకు మేత, నీరు, వైద్యం, షెడ్లు, గొర్రెల కాపరులకు ఆసరా పించన్లు,ఎక్స్ గ్రేషియా, యువతకు సబ్సిడీ రుణాలు, గొర్రెల పెంపకందారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చిస్తారు. ఈ సమావేశమునకు జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు, మండల, అధ్యక్ష కార్యదర్శులు, సంఘం ముఖ్య కార్యకర్తలు, సొసైటీల అధ్యక్ష కార్యదర్శులు సకాలంలో తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సలహాదారులు కల్లూరి మల్లేశం,అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించాలి

నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మికులకు లక్ష ద్విచక్ర వాహనాలు అందిస్తామన్న ప్రభుత్వం ఆ హామీ మేరకు వెంటనే పంపిణీ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిపై ఆదారపడి జీవించే కార్మికులకు భరోసా, భద్రత కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. ఆకాశాన్నంటే అద్దాల మేడలు నిర్మిస్తున్న కార్మికులకు ఉండటానికి కనీసం ఇల్లు లేక దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. హామీల అమలు కోసం కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రాసాల రమేష్, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, దుర్గ నర్సింహ్మ, కొల్లూరు నాగరాజు, గొర్రె మల్లయ్య, గొరిగె ఆదిమల్లయ్య, నూకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

5నుండి రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పార్టీ మండల కార్యదర్శి పగిల లింగారెడ్డి అన్నారుసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ తేదీ పార్టీ కార్యాలయం పెద్దన్న భవనంలో మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలిపారు ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం పార్టీ కార్యకర్తలను కేంద్రంలోని రాష్ట్రం విధానలను తిప్పి కొట్టడం కోసం పార్టీ నాయకత్వానికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ రాజకీయ శిక్షణ తరగతులకు మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులంతా హాజరై శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరారుమండల. వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దళితుల అందరికీ దళిత బంధు బీసీ బందు అర్హులైన వారందరికీ గ్రామ సభ ద్వారా ఎంపిక చేసి ఇవ్వాలని దాని ద్వారా ఇబ్బందులు జరిగే అవకాశం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మంచాల మధు సభ్యులు గూడూరు రామ్ రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

దోర్నాల రుద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల రుద్రయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ చిన్న కొండూరు గ్రామ శాఖ అధ్యక్షుడు తీగుల చంద్రయ్య కొని ఆడారు.దోర్నాల రుద్రయ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ చిన్న కొండూరు గ్రామ శాఖ నుంచి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు.చిన్న కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారు అనివారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ దోర్నాల రుద్రయ్య కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్, చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు గడ్డం సత్తయ్య, చెక్క యాదయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దోర్నాల బిక్షపతి, స్వామి, కిషన్, సోమయ్య, నారాయణ, నరసింహ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సిగ్నేచర్ ఇండిపెండెంట్ హౌస్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలో ని టీచర్స్ కాలనీ లో సిగ్నేచర్ ఇండిపెండెంట్ హౌస్ ను ప్రారంభించిన ఎస్ జి గ్రూప్ అధినేత వికాస్ రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. భువనగిరి ప్రజల సొంత ఇంటి కళ ను సొతం చేసువాలని, అతి తక్కువ ధరకు ప్లాట్స్ అమ్ముతున్నామని తెలిపారు. అన్ని రకాల పర్మిషన్ కలిగిన ఈ ప్లాట్స్ పూర్తిగా వస్తూ, రోడ్డు సౌకర్యం తో భువనగిరి ప్రజలు కు అన్ని సౌకర్యాలు దగ్గర గా ఉందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యే జోక్యం ఎందుకు?

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో ప్రజాప్రతినిధుల, ఎమ్మెల్యే జోక్యం లేకుండా అధికారులు వార్డు సభలలోనే అర్హులకు పథకాలను ప్రకటించాలని సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు. ఆదివారం ఆయన తారకరామా నగర్ లో సిపిఎం శ్రేణులతో కలిసి నిరసన, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణ ప్రభుత్వం దళిత, బీసీ, మైనార్టీల బంధు ప్రకటిస్తుందని, గృహలక్ష్మి పథకం ఇతర అనేక పథకాలు ఎమ్మెల్యే ప్రాధాన్యం లేకుండా వార్డు సభలలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ పథకాల్లో అవకతవకలు గతంలో లబ్ధి పొందిన టిఆర్ఎస్ కార్యకర్తలకి మరల పథకాలు మంజూరు చేస్తున్నారని,ఈ పథకాలను వార్డు సభలో నిర్ణయించి నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున భువనగిరి పట్టణంలో కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గంధ మల్ల మాతయ్య, శాఖ కార్యదర్శి వల్దాస్ అంజయ్య, స్వామి, రాజు లావణ్య, భద్రమ్మ లు పాల్గొన్నారు.

నక్ష బాటను పునరుద్ధరించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రం గట్టు మైసమ్మ ఆలయం మీదుగా జియాపల్లి బీటీ రోడ్డుకు అనుసంధానంగా ఉన్న నక్ష బాటను పునరుద్ధరించాలని మండల కేంద్రం వాసులు ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. బొమ్మలరామారం మండల కేంద్రం నుండి జియాపల్లి తండా వరకు గ్రామస్తుల ఆరాధ్య దైవమైన గట్టు మైసమ్మ ఆలయం ప్రాంగణం గుండా పూర్వకాలం నుండి బండ్ల బాట మరమ్మతులుకు నోచుకోకపోవడంతో ఆ బండ్ల బాట కాస్త కబ్జాలకు గురైందన్నారు. ఘట్కేసర్, ఉప్పల్ పరిసర ప్రాంతాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రవాణా సౌకర్యం మెరుగుపరడంతో చాలామందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈదమ్మ పీఏసీఎస్ చైర్మన్ బాల నరసింహ, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, కట్ట శ్రీకాంత్ గౌడ్, గుర్రాల లక్ష్మారెడ్డి, మైలారం రామకృష్ణ, జూపల్లి భరత్ కుమార్, ఉపేందర్, పాపిరెడ్డి , మహేందర్ రెడ్డి, వెంకటేష్, గురువా రెడ్డి, మహేష్ గౌడ్, కుమార్, మహేందర్, రాజు, శాంతా చారి, రవి ఏకలవ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఆర్థిక ఇబ్బందులతో, ఆత్మహత్యకు పాల్పడిన చేనేత కార్మికుడు మిర్యాల కిష్టయ్య కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చి, ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మిర్యాల భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కిష్టయ్య కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలోని మిర్యాల కిష్టయ్య కుటుంబ పోషణ కోసం వయోబారంతో కూడ మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. వృత్తి సరిగ్గా నడవక, పూటగడవక, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతుండడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చేనేత కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత బీమా అమలు చెయ్యాలనీ, కార్మికుని యజమాని కోల్పోయిన ప్రతి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత మండల నాయకులు గంజి అశోకు, పెండం భావన ఋషి, సాయిని అంజయ్య పాల్గొన్నారు.

ప్యారగన్ ఎక్స్క్లూజివ్ షోరూం ప్రారంభించిన ఎర్రోళ్ల

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని ప్యారగన్ ఎక్స్క్లూజివ్ షో రూమ్ చైర్మన్ పద్మశ్రీ నర్రా రవికుమార్, డిక్కి, టీఎస్ ఎంఎస్ ఐడిసి డా ఎర్రోళ్ళ శ్రీనివాస్, టీఎస్ ఎస్‌జిహెచ్ పిసిఎఫ్ చైర్మన్ డా దూదిమెట్ల బాల్ రాజు యాదవ్ ప్రారంభించి మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్యారగన్ ఎక్స్క్లూజివ్ సోరూమ్ అత్యధిక అధ్నికకపరికరాలు పెద్దలకు చిన్నలకు అవసరమైన బ్యాండ్ వ్యక్తులు జిల్లాలలోన్న ప్రజలు సద్వినియోగం చేసువాలని కోరారు. కాలని జిల్లా ప్రజలను బ్రాండ్ బాటా, ప్యారగన్ వస్తులను గారంటిగ ఉన్న వస్తులను కనుగోలు చేసి సంస్థ ప్రజలు సహకరించి, అభివృద్ధి పథకంలో దూసుకోపోలాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడిన అనంతరం గ్యారంటి కంఫనిలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏన బోయిన ఆంజనేయులు , గ్రంథాలయ చైర్మన్ జడల అమరీందర్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పెంట నర్సింహ, ఇట్టబోయిన గోపాల్, డిక్కీ నెక్స్ జెన్ రాష్ట్ర కన్వీనర్ నల్ల మీసాల అరుణ్ కుమార్, నల్లా,దీపక్ , మజేష్ ప్యారగావ్ సంస్థ రాష్ట్ర ఇంచార్చి కె కే రావు, వారి బృందం, ఘట్కేసర్ మున్సిపాల్ చైర్మన్ ముల్లి పావని జరగయ్య మాదవ్, కడుపోల్ల మల్లేష్, చిలక మరి గణేష్ మాదిగ లు పాల్గొన్నారు.

అనాజీపురంలో స్వచ్ఛత హీసేవ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. గ్రామం మొత్తం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ టి నాగిరెడ్డి , భువనగిరి ఎంపీడీవో జి నరేందర్ రెడ్డి, సిపిఎం నాయకురాలు గ్రామ సర్పంచ్ ఎద్దునూరి ప్రేమలత మల్లేశం, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ఆలేరు పురపాలక సంఘంలోని వివిధ వార్డులలో ఆదివారం స్వచ్ఛతా హీసేవా కార్యక్రమాన్ని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగులతో కలిసి ప్రారంభించారు. విసరాల పరిశుభ్రతకు తోడ్పాటు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు



- భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి


నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి


డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్టం పరంగా నేరం. పార్టీలకతీతంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పేద యువతి యువకులకు లర్నింగ్ లైసెన్సులను భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అందజేసి ఆదివారం పురపాలక కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామం లోని సమస్యలు పరిష్కారమైనప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి 9 సంవత్సరాల కాలంలో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు.ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మండలానికి కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు గతంలో జరిగిన అభివృద్ధి ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో పోచంపల్లి మండలం ఎంతో అభివృద్ధి చెందింది అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ షీట్ లైట్లు.మంచినీటి వసతి కల్పించి ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి సింగల్ విండో చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి రావుల శేఖర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు %జూ% సుధాకర్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు.బత్తుల మాధవి శ్రీశైలం ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు .....కొనసాగుతున్న మండల దీక్ష :నవ తెలంగాణ విలేకరి రాజాపేట:రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 418 వ రోజుకు చేరింది. ఈదీక్షకి గుర్రంసిద్ధిరాములు, చల్లూరిచిన్నపోశయ్య, కలకుంట్లకొమురయ్య, , కర్నాటిరాజేష్, బందేలయాదగిరి, కటకంనగేష్, కలక%శీ%ట్లమధు, ఎలగందులశ్రీనివాస్, లెల్లెపాటిపాపిరెడ్డి, యం.డి.హుషేన్ ,ప్రభాకర్ ,గట్టుసుదర్శన్ లెల్లపాటినర్సిరెడ్డి, ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ పాక వెంకటేశం, స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.

కొడుకు అంత్యక్రియలు ముగిసిన కొద్దిసేపటికే తల్లి మృతి

- ఇంటికి చేరుకొక ముందే బంధువులు తిరిగి రాక

నవతెలంగాణ-రామన్నపేట





కొడుకు అంత్యక్రియలు ముగిసిన కొద్దిసేపటికే తల్లి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన మాల్గ వొల్లయ్య(70) అనారోగ్యంతో మృతి చెందారు. పెద్ద కొడుకు అనారోగ్యంతో తన కళ్ళముందే మృతి చెందారని కలత చెంది తీవ్రంగా దుఃఖించిన మాల్గ మల్లమ్మ(90) శనివారం సాయంత్రం వొల్లయ్య మృతదేహానికి అంత్యక్రియలు ముగిసిన కొద్దిసేపటికి తల్లి మాల్గా మల్లమ్మ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగిపోయారు. మల్లయ్య అంత్యక్రియలకు వచ్చి అనంతరం తిరిగి వెళ్ళిన బంధువులు వారి వారి ఇండ్లకు చేరకముందే మల్లమ్మ చనిపోయిందన్న కబురు అందడంతో తిరిగి రామన్నపేటకు పయనమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే ఇంట్లో వరుస వరుసగా మరణాలు సంభవించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.

కుంటుపడుతున్న ఆలేరు అభివృద్ధి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు నియోజక వర్గ కేంద్రంలో ఉండాల్సిన, మెడికల్ కాలేజీ, వందపడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే గొంగిడి. సునీత యాదగిరిగుట్టకు తరలించడం సరికాదని, ఆలేరు అభివృద్ధి కుంటుపడుతుందని రెవిన్యూ డివిజన్ పోరాట కమిటీ కన్వీనర్, పసుపు నూరి వీరేశం, కోకన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని షారాజీపేట, తూర్పు గూడెం, కొల్లూరు గ్రామాలలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే ఆలేరు అభివృద్ధి పట్ల అనుసరిస్తున్న వివక్షతను ప్రజలు అర్థం చేసుకోవాలని, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు, సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య లు అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట గ్రామ కమిటీ లను నిర్మాణ పట్టీలను నియమించారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆలేరు ఎమ్మెల్యే ను డిమాండ్ చేస్తూ, అక్టోబర్ 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, అక్టోబర్ 5 నాడు ఆలేరు బంద్ కు పిలుపు ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వర్గాలు, విద్యార్థి, యువకులు, మహిళలు, రైతులు, కూలీలు, కార్మికులు సమస్త ప్రజానీకం.పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శారాజీపేట, తూర్పు గూడెం, కొల్లూరు గ్రామాల జరిగిన ప్రజాచైతన్య కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీటీసీ, బత్తుల నరెందర్‌రెడ్డి, బెంజారపు రవి, ఉప్పు రామనర్సయ్య, దూపటి వెంకటేష్, శేఖర్, ఆగులు, శ్రీను, మదు, అందే అంజయ్య, ముప్పిడి వెంకటేష్, గాజరాజుల శంకర్, గాజరాజుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్లు, కలెక్షన్లపైనే వారి సోయి: బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట రూరల్..

ఎలక్షన్లు, కలెక్షన్ల మీద ఉన్న సోయి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి మీద బిఆర్ఎస్ నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డికి లేదని అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజపేట మండలం పారుపల్లి గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆరెస్ పార్టీ నుండి సుమారు 150మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. గ్రామనికి చెందిన బిఆరెస్ మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, పాల సంఘం చైర్మన్ గౌర శ్రీశైలం తో పెద్దఎతున్న కాంగ్రెస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల కోసం పనిచేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే రెండుసార్లు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి భర్త మహేందర్ రెడ్డి సహకారంతో వందల ఎకరాల భూమి, వందల కోట్ల డబ్బు సంపాదించారు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు బుడిగ పెంటయ్య, యూత్ అధ్యక్షుడు ఇంజ నరేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భూపతి యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ రాపోలు, గ్రామ శాఖ అధ్యక్షుడు మోటి బాల మల్లేశం, గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం కపిల్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు శ్రీను, వార్డు మెంబర్ భాస్కర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. గ్రామనికి చెందిన బిఆరెస్ మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, పాల సంఘం చైర్మన్ గౌర శ్రీశైలం తో పెద్దఎతున్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కడారు బాలయ్య,గౌర బాలరాజు,చీర భాస్కర్,గౌర శ్రీశైలం, జూకంటి రవి,జూకంటి బీరప్ప,పుప్పాల యాదయ్య,జూకంటి రవి,బుగ్గ స్వామి,జూకంటి సిద్దులు,జూకంటి చిన్న వీరయ్య జూకంటి చంద్రయ్య,మోటే సిద్దులు,బుర్రి మల్లయ్య,రావుల సిద్దిరాజు,జూకంటి కొమురయ్య,ఉప్పలయ్య,గౌర సత్తయ్య,, మల్లయ్య,చీర నర్సయ్య,జూకంటి సత్తయ్య,జూకంటి బాలయ్య,గౌర సిద్ధిరాములు,జూకంటి అయిలయ్య,ఎర్ర సిద్దయ్య,బుర్రి పర్వతాలు,చీర భాస్కర్,జూకంటి భరత్,బుగ్గ సిద్దులు ,రావుల బాలకిషన్,,రావుల బాలయ్య,రావుల గోపాల్,కడారు చంద్రయ్య,తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ , రంగ నరేష్, జూకంటి వీరయ్య, బాల మల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ ఉత్సవాలు

నవతెలంగాణ-అడ్డగుడూర్

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు ఉత్సవాలలో భాగంగా తపాలా శాఖ వారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు గుర్తుగా దేశవ్యాప్తంగా "మేరీ మాటీ మేరా దేశ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆ శాఖ నల్గొండ నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.రవి పేర్కొన్నారు. ఇందులో భాగంగా తపాలా శాఖ మెయిల్ ఓవర్సీర్ నరేష్ ఆధ్వర్యంలో తపాలా సిబ్బంది శుక్రవారం నాడు అడ్డగూడూరు గ్రామంలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుల కుటుంబాలను సందర్శించి, వారు నివసించిన ప్రదేశాలలోని మట్టిని వారి వారసుల నుండి సేకరించారు. ఈ మట్టిని ఢిల్లీ లో ఏర్పాటు చేయబోయే అమృత వాటిక కోసం పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్డగూడూరు మండల ఎం.పి.పి. శ్రీ డి. అంజయ్య మాట్లాడుతూ : ఈ కార్యక్రమం ద్వారా దేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ముఖ్య పాత్ర పోషించిన అమరవీరుల సేవలను గుర్తుచేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి తపాలా సిబ్బంది ప్రభాకర్, బుచ్చయ్య, నర్సయ్య, తరుణ్ పాల్గొన్నారు.

డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ల వితరణ

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం సామాజిక భాధ్యతలో భాగంగా సమీప గ్రామాలైన రావిపహాడ్, మహంకాళిగూడెం, శూన్యంపహాడ్ గ్రామాల ప్రజల సౌకర్యార్థం బాడీ ఫ్రీజర్ బాక్స్‌లను ఆదివారం అందించారు.ఈ సందర్భంగా ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస్‌రాజు, సీజీఎం ఎస్.నాగ మల్లేశ్వరరావులు మాట్లాడారు. గ్రామాల్లో కుటుంబాలలో



చనిపోయిన వారి పార్థివ దేహాన్ని ఖననం చేసే ప్రక్రియ వరకు వారి కుటుంబాలు చివరి చూపు చూసుకునే సదుపాయం బాడీ ఫ్రీజర్‌లు ఇవ్వడం ద్వారా కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంభందిత గ్రామాల సర్పంచులు నంబూరి కృష్ణారెడ్డి, శ్వేతా విజయ్, ఉద్యానాయక్, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.ఆయా గ్రామస్తులు ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

వీరభద్రమ్మ దశ దిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ మాతృమూర్తి గోపగాని వీరభద్రమ్మ దశదినకర్మ ఆత్మకూరు ఎస్ మండలం బొప్పారం గ్రామంలో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి నివాళులర్పించారు.ఆయన వెంట ఆ పార్టీ జిల్లాకార్యదర్శివర్గసభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి అవిరె అప్పయ్య, జర్నలిస్టు ఎరుకలి సైదులు ఉన్నారు.



- ప్రజాధనం వృథా
- పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న టీచర్లు, పర్యవేక్షణ అధికారులు
- అధికారులే వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలో అంగన్వాడీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.దీనికి కారణం అంగన్వాడీ టీచర్లు హైదరాబాద్‌నుంచి వచ్చి పోతుండడమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. సూపర్ వైజర్ల పర్యవేక్షణ లేక గిరిజన తండాల్లో సెంటర్ల నిర్వహణ ఇష్టరాజ్యమైందని ఆరోపిస్తున్నారు.టీచర్లకు ఇష్టం వచ్చినప్పుడు మాత్రమే సెంటర్లు తెరుస్తారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పర్యవేక్షించి సక్రమ మార్గంలో పెట్టాల్సిన అధికారులే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అంగన్వాడీ వ్యవస్థ అస్తవ్యస్తం

ప్రజల ఆరోపణ మేరకు నవతెలంగాణ పలు గిరిజన తండాలను పర్యవేక్షించగా అంగన్వాడి కేంద్రాలు తాళాలు వేసి ఉన్న దృశ్యాలు కనిపించాయి.గృహప్రవేశానికి డబ్బులు ఇవ్వాలని,యూనియన్ మహాసభలకు చందాలు ఇవ్వాలని,శ్రీమంత కార్యక్రమాలకు డబ్బులు ఇప్పిస్తానని రకరకాల కారణాల పేరుతో అంగన్వాడి కేంద్ర కార్యకర్తల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాల తనిఖీకి వచ్చిన సందర్భంలో సరుకులను సంచులను నిండా నింపుకుని తీసుకెళ్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు.అదనపు బాధ్యతలు చాలవన్నట్టుగా టీఎస్జీవో నాయకుని పుట్టినరోజు వేడుకలకు సైతం అంగన్వాడీ సిబ్బందిని తరలిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

మండలంలో 55 మెయిన్,11 మినీ మొత్తం 66 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.వీటిల్లో 525 మంది గర్భిణులు,బాలింతలు ఉన్నారు.1140 మంది 6నెలల నుండి మూడేండ్ల పిల్లలున్నారు.712 మంది 3నుంచి ఆరేండ్ల పిల్లలు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.గర్భిణులు, బాలింతలకు రోజుకు 150 గ్రాముల బియ్యం,30 గ్రాముల పప్పు,16 గ్రాముల నూనె,200 ఎంఎల్ పాలు, గుడ్డు ఇవ్వాల్సి ఉంది.పిల్లలకు 75 గ్రాముల బియ్యం,15 గ్రాముల పప్పు,5గ్రాముల నూనె,100 గ్రా.బాలామృతం,గుడ్డు,20 గ్రాముల మురుకులు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి వచ్చే సరుకులు సక్రమంగా అందుతున్నాయ లేదా అని పర్యవేక్షించేందుకు నారాయణపురం, పుట్టపాక,సర్వేలు మూడు సెక్టార్లుగా విభజించారు.క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు, డివిజన్ స్థాయిలో సీడీపీఓ,జిల్లా స్థాయిలో ప్రాజెక్టు డైరెక్టర్ నియమించబడ్డారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పర్యవేక్షించకుండా కాసులకు కక్కుర్తి పడటంతో మండలంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని పలువురు విమర్శిస్తున్నారు.తండాల్లోని అనేక సెంటర్లలో ఇద్దరు నుంచి ఆరుగురు పిల్లలు మించి లేకపోయినా రికార్డుల్లో మాత్రం అధిక సంఖ్యలో పిల్లల పేర్లు నమోదు చేసి ప్రభుత్వం నుంచి వచ్చే సరుకులను కాజేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు.నాణ్యమైన గుడ్లు, సరుకులు ఇప్పించాల్సిన అధికారులు నాసిరకం గుడ్లు వస్తున్న పట్టించుకోకుండా ఏజెన్సీల వద్ద నెలసరి మామూళ్లు తీసుకున్నట్టు సమాచారం.

సమస్యల్లో అంగన్వాడీలు

ఆరేండ్లుగా టీఏ,డీఏ బిల్లులు ఇవ్వడం లేదు.బిఎల్ఓ బాధ్యతలు,రేషన్ కార్డుల వెరిఫికేషన్లు వంటి అదనపు బాధ్యతలతో ఇబ్బందులు పడుతున్నారు.అంగన్వాడీ కేంద్రాలకు అద్దె చెల్లించకపోవడం.నిర్వహణ ఖర్చులు ఇవ్వకపోవడం.వేసవి సెలవులు ఇవ్వకపోవడం.వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్‌లో ఇవ్వకపోవడం.ఆన్లైన్ ద్వారా రోజుకు మూడు ఫొటోల పేరుతో అధికారుల వేధింపులు,గ్రామాల్లో రాజకీయ వేధింపుల వంటి అనేక సమస్యలతో అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారు.పరిష్కరించాల్సిన అధికారులు సెంటర్లు సరిగా నడవలేదనే కారణంతో డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఆరోపణలు అవాస్తవం: సీడీపీఓ

సెంటర్ల దగ్గర ఎలాంటి డబ్బులు తీసుకోలేదు.అధికారికంగా నేను ఎవరి పుట్టిన రోజు వేడుకలకు వెళ్ళమని చెప్పలేదు.మండలంలో అంగన్వాడీ సెంటర్లు సరిగా నడవకుండా పిల్లలు లేకుండా ఉన్నాయనే విషయం తన దృష్టికి రాలేదు.తప్పకుండా పర్యవేక్షించి సరిచేస్తా.ప్రభుత్వం నుంచి వచ్చే సరుకులు లబ్దిదారులకు అందేలా చూస్తా.

కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- ప్రమాద కార్మికుడికి బియ్యం, నగదు సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మికుల ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. పెయింటింగ్ పని కోసం బైకుపై వెళుతుండగా ప్రమాద శాత్తు కాలికి గాయమైన కార్మికుడు పందుల వినోద్‌కు బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, 5వేల రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు. ఆపదలో ఉన్న కార్మికులను కార్మిక సంక్షేమశాఖ బోర్డు సాయం చేసి ఆదుకోవాలన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా అనేక పథకాలు కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడు సంఘంలో సభ్యత్వం తీసుకొని గుర్తింపు కార్డు పొందాలన్నారు. ఆపదలో ఉన్న కార్మికుడిని తోటి కార్మికులు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎం.నాయుడు, మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మందరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్కే సైదులు నాయక్, ఉపాధ్యక్షులు వలపట్ల సురేందర్, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, కోటి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీఎంఆర్ ప్రారంభం



- సందడి చేసిన ప్రముఖ సినీనటి రాశి ఖన్నా
- సరసమైన ధరలతో వస్త్రాలు అందించాలి :ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని హనుమాన్‌పేట సాగర్‌రోడ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. సినీనటి రాశి కన్నా వస్త్ర దుకాణాన్ని సందర్శించి సందడి చేసింది. ప్రముఖ మిమిక్రీ యాంకర్ శివారెడ్డి రాజకీయ ప్రముఖ నాయకులు, సినీ యాక్టర్‌ల గొంతుతో మిమిక్రీ చేశారు. గాయకులు మానస పాటలతో ఉత్తేజపరిచారు. పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చారు.

నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరలకే అందించాలి :ఎమ్మెల్యే

నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరలకే అందించాలని ఎమ్మెల్యే నల్లగోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని అనేక రంగాలలో పెద్ద పెద్ద మాల్స్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. అన్ని రకాల నాణ్యమైన వస్త్రాలు ఈ మాల్స్‌లో దొరుకుతాయని, అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు.

శుభకార్యాలకు వేదిక సీఎంఆర్ మాల్
సినీనటి రాశి ఖన్నా

అన్ని రకాల శుభకార్యాలకు వేదికగా సీఎంఆర్ మాల్ గెలిచిందని సినీనటి రాశిఖన్నా అన్నారు. వస్త్ర ప్రపంచంలో అతిపెద్ద షాపింగ్ మాల్‌గా సీఎంఆర్ నిలిచిందని, శుభకార్యాలకు అవసరమైన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అతి తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలు అమ్ముతున్నారని అన్ని వర్గాల ప్రజలకు ఈ సీఎంఆర్ మాల్ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు ఆదరించి వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ వైస్



చైర్మన్ కుర్ర విష్ణు, స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, షాపింగ్ మాల్ చైర్మన్ మావూరి వెంకటరమణ, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, పట్టణాధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఆదర్శం



- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ:అమలుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామంలో నివాసిత స్థలాల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 180 మందికి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కేసీఆర్ మూడోసారి అధికారం చేపడతారన్నారు. దొండవారిగూడెం గ్రామానికి ఇప్పటి వరకు 11 కోట్ల 7 లక్షల 63 వేల 659 రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, సర్పంచ్ ఎలకాని సుజాత రమణ, పాశం నరసింహారెడ్డి, మంజ్యా నాయక్, ఎంపీటీసీ పాశం హైమవతి, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరమల్ల ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, శ్రీకాంత్‌రెడ్డి, చీన్యా నాయక్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు రూ.21 వేల వేతనమివ్వాలి

- అక్టోబర్ 8 నుండి నిరవధిక సమ్మె
- కమిషనర్‌కు సమ్మె నోటీసులు

నవతెలంగాణం-దేవరకొండ

ధనిక రాష్ట్రం తెలంగాణలో మున్సిపల్ కార్మికులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో 21 వేల వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత ఇతర అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 8 నుండి చేస్తున్న నిరవధిక సమ్మె నోటీసులు దేవరకొండ మున్సిపల్ మేనేజర్ ప్రశాంతికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లు, 13 మున్సిపల్ కార్పొరేషన్‌లు, 142 మున్సిపాలిటీలలో 65 వేల మంది సంవత్సరాల తరబడి విధులను నిర్వహిస్తూ వివిధ కేటగిరీలలో పనిచేస్తున్నారన్నారు. వీరికి పని భద్రత లేదని, సరైన వేతనాలు అమలు కావడం లేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో మున్సిపల్ కార్మికులకు 21 వేల వేతనం తక్షణమే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ పిఆర్సి కమిషన్ సిఫారసులు, మధ్యంతర భృతి, మున్సిపల్ కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ వారికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నాగటి. నాగరాజు, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మహిళా కార్మికుల కన్వీనర్ పొట్ట.తారమ్మ కొత్తపెల్లి జంగయ్య, పొట్ట శేఖర్, రాంబాబు, యేసు, పొట్టరాము, అంకూరిమల్లమ్మ, మాతంగి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ ప్రాంతంలో కవులు, కళాకారులకు కొదవలేదు



కోదాడరూరల్:కోదాడ ప్రాంతంలో కవులు కళాకారులకు కొదవలేదని తెలుగు సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్‌హాల్ లో తెలుగు విశ్వ విద్యాలయం ద్వారా కీర్తి పురస్కారాన్ని పొందిన కేఆర్ఆర్ కళాశాల తెలుగు లెక్చరర్ తెర సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లుకు ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కవులు, కళాకారులకు సాహితీవేత్తలకు పెద్దపీట వేశామన్నారు.నేడు ఉన్నత పదవుల్లో కవులు కళాకారులు సాహితీవేత్తలు ఉన్నారన్నారు.కౌలు కళాకారులకు నాయకులకు ప్రభుత్వం ఉపాధి కూడా కల్పించిందన్నారు.తెర సంస్కృతిక కళామండలి ద్వారా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కోదాడ ప్రాంతంలో కళారంగానికి వేముల అండగా నిలబడ్డారని కొనియాడారు. కళారంగం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వేములకు కీర్తి పురస్కార అవార్డు రావడం అభినందనీయమన్నారు. కళ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు పొందాలన్నారు ఈ సందర్భంగా వేములను ఆయన పూలమాలలతో, మెమోంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి గణేష్, అందే సత్యం, పట్టణ పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కవులు, కళాకారులు, కళాభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పనులలో బొమ్మలరామారాన్ని తీర్చిదిద్దుతాం

- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిపిన ప్రభుత్వ విప్ అలేర్ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ఆదివారం రోజున మండలంలోని హాజీపురం, మల్యాల, మునీరాబాద్, బొమ్మలరామారం, సోలిపేట ,ప్యారారం, చీకటిమామిడి, గ్రామాల్లో రూ.14 కోట్ల 85 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కొరకు పరితపించే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా ఇచ్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని రైతును రాజులు చేయాలని ఉద్దేశంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా సీఎం కేసీఆర్ సారధ్యంలో ప్రభుత్వ విప్పు ప్రగతి పనుల్లో బొమ్మలరామారం తీర్చిదిద్దుతానని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని అన్నారు.ఇటివలే కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ అని, జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి కానీ, రాష్ట్రానికి



ఒక విధానం ప్రకటిస్తున్నారంటే ఇది చౌకబారు రాజకీయమేనని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే ఆరు గ్యారెంటీలని కాంగ్రెస్ పార్టీ డ్రామా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,సింగల్ విండో చైర్మన్ బాల్ నరసింహ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి, సర్పంచులు నవీన్ గౌడ్, మచ్చ వసంత శ్రీనివాస్ గౌడ్,కవిత వెంకటేష్ గౌడ్,అశోక్, హారిక లక్ష్మారెడ్డి,రమాదేవి రామ్ రెడ్డి, అశోక్ నాయక్,గణేష్, దామోదర్,లక్ష్మారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి,రామకృష్ణ, నవీన్ బోనకుర మల్లేష్, కట్ట శ్రీకాంత్, ఉపేందర్, మహేష్, గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న పల్లెల్లో స్వచ్ఛతా హీ సేవ

- గ్రామల పారిశుధ్య పరిరక్షణకు కొనసాగుతున్న కార్యక్రమాలు
- నేటితో 15 రోజులు పూర్తి
- నేడు గ్రామాలలో గ్రామసభలు
- జిల్లాలో 475 గ్రామ పంచాయతీల్లో నిర్వహణ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పల్లెల్లో పారిశుద్ధ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక కార్యక మాలు నిర్వహించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే స్వచ్ఛ గ్రామాలు రూపుదిద్దుకుంటాయని గాంధీజీ ఆనాడే అన్నారు.ఆయన జయంతి సందర్భంగా పంచాయతీల్లో స్వచ్ఛతా హీ 'సేవా' కార్యక్రమాలకు ప్రధాని నరేంద్ర మోడీ2021, అక్టోబర్ 2న శ్రీకారం చుట్టారు.2023 స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా స్వచ్ఛ హీ సేవ కార్యక్రమం నేటితో ముగియనుంది.స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశారు.సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమాలను అమలు చేశారు.జిల్లాలోని 475 గ్రామ పంచాయతీల పరిధిలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రత్యేక కార్యాచరణకు చర్యలు..

జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యాచరణ అమలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ప్రధానంగా, గ్రామాల్లో అంగన్వాడీ పాఠశాలలు తదితర ప్రజా ప్రయోగ ప్రదేశాల్లో ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యపనులు పూర్తయ్యాయి.చెత్తాచెదారం, కాలువల్లో పేరుకున్న మురుగును శుభ్రం చేశారు.పంచాయతీ పాలకవర్గాలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలతో శ్రమదానాలు నిర్వహించారు.పంచాయతీల్లో ఏర్పాటు చేసిన కంపోస్టు షెడ్లలో తడి, పొడి చెత్త వేరుచేయడంతో పాటు సేంద్రియ ఎరువులు తయారు చేయడంపై దృష్టి సారించారు. నేడు గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే గ్రామ సభల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని తీర్మానం చేయనున్నారు.అన్ని పంచాయతీల్లో ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించేలా కార్యచరణ రూపొందించారు.దానికి ప్రత్యామ్నాయంగా కాగితం, వస్త్రం, జూట్ సంచులు వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నారు.

రోజుల వారీగా చేపట్టిన కార్యక్రమాలు ఇలా...

సెప్టెంబర్ 17 ఆదివారం స్వచ్ఛ ఆదివారంగా నిర్వహించి ప్రతిగ్రామ పంచాయతీలో కనీసం 100 మందితో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.18న పర్యావరణ హితమైన పండగలపై యువత, మహిళా సంఘాలచే సమావేశాలు నిర్వహించారు.19 న చెత్త నిర్వహణ విధానంపై ఒక గంట పాటు బోధించడం, విద్యార్థులు, యువకులచే స్వచ్ఛ ప్రతిజ్ఞలు, ర్యాలీలు,స్వచ్ఛ నడక, గ్రామంలోని డంపింగ్ యార్డు సందర్శింణ, వర్మి కంపోస్ట్ తయారీ గురించి చర్చించారు.వ్యర్థాల నిర్వహణ, ఆస్తుల రిపేరు, మరమ్మతులు, ట్రాక్టర్,ట్రాలీ, డంపింగ్ యార్డ్,ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు పెయింటింగ్‌చే అలంకరణ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.20న స్వచ్ఛత పై విద్యార్థులు, యువతకు చిత్ర లేఖనం, క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన, పలు రకాల పోటీలు, మహిళలకు రంగోలి ఇతర పోటీలు నిర్వహించారు.అలాగే విజేతలను సన్మానించి, బహుమతులు ప్రదానం చేశారు.21గురువారం స్వయం సహాయక మహిళాలచే ప్రత్యేక సమావేశాలు, స్వచ్ఛత సమ్మేళనాలు,శ్రమదానం,ఇంటి వద్దనే తడి, పొడి చెత్త వేరు చేయడంపై చర్చ కార్యక్రమాల పై అవగాహన కల్పించారు.అదేవిధంగా 22న గుడ్ ఫ్రైడే ను నిర్వహించారు.23న ప్రతీ ప్రభుత్వ, ఇతర సంస్థలలో శ్రమదానం,వ్యర్థాల నిర్వహణ సమర్ధవంతంగా చేపడుతున్న ఉత్తమ సంస్థలను గుర్తించి సన్మానించడం, గ్రామంలో చెత్త వేసే ప్రదేశాలను గుర్తించి తొలగించడం, కళా జాత కార్యక్రమాలచే స్వచ్ఛతపై అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.అదే విందగా నేటి వరకు జరుగనున్న కార్యక్రమాల వివరాలు **రాష్ట్ర గ్రామీణాభివృద్ధి** శాఖ అధికారులు విడుదల చేయనున్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం
డీఆర్డీఏ పీడీ -కిరణ్‌కుమార్

అన్ని గ్రామ పంచాయతీలు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.పల్లెల్లో స్వచ్ఛతకు



ప్రాధాన్యమిచ్చేలా పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశాం. మొక్కుబడిగా కాకుండా ప్రత్యేక శ్రద్ధతో పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశాం. అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నాం.

రెవెన్యూ డివిజన్ చేయాలని నిరసన

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి రెవెన్యూ డివిజన్ చేయాలని నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ప్రజా సంఘాలు, అఖిలపక్షాల నాయకులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, డోలు దెబ్బ మండల అధ్యక్షుడు పన్నాల మల్లయ్య, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, బిరుదోజు సుదర్శన చారి, ఎండి ఖాదర్ భాయ్, వెంకట్ రెడ్డి, సైదులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్,ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్పీలను గుర్తించి, గౌరవ వేతనం పెంచినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఫ్లెక్సీ బొమ్మలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మోరిగాడి మాధవి వెంకటేష్, ఆర్పీలు బింగి అన్నపూర్ణ, డి .ధనలక్ష్మి, ఎం. నవనీత, ఎం. సునీత, పి. భాగ్య, కె .రమ, ఏ. దేవి, ఎం. వందన, ఎస్.మహేశ్వరి, కే. సమ్మక్క, సిహెచ్ .వాణి, తదితరులు పాల్గొన్నారు.



'నీతిమాలిన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ నకిరేకల్'

నవతెలంగాణ-నకిరేకల్

నీతిమాలిన రాజకీయాలకు నకిరేకల్ నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్‌గా మారుతుందని తాను ఊహించలేదని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు సేవ చేయాలన్నా తలంపుతో వ్యాపారాలు వ్యక్తిగత జీవితం పక్కన పెట్టి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే ఆ ప్రజాప్రతిని సైతం మోసం చేసి పార్టీ మారిపోయాడన్నారు. నాటి నుండి కాంగ్రెస్ పార్టీకి దిక్కు లేకుండా పోతుందన్న ఆలోచనతో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో తాను ముందుండి పార్టీ బలోపేతం కోసం కృషి చేశానన్నారు. నేడు బీఆర్ఎస్ పార్టీలో గెలవడని టికెట్ నిరాకరించిన అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీలో గెలుపు గుర్రం అంటూ దొంగ సర్వేల పేరుతో ప్యారా షుట్‌లో దింపి మీ అభ్యర్థి ఈయన అంటే సంవత్సరాల తరబడి పని చేసిన వారు ఏమైపోవాలని ప్రశ్నించారు. రాజకీయాలలో హత్యలు ఉండవని ఆత్మహత్యలే ఉంటాయని జరిగిన సంఘటనలు నిరూపించాయన్నారు. ఏది ఏమైనా తన శక్తి మేరకు నియోజకవర్గంలో ప్రజలకు సహాయ సహకారాలు చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశానన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కోమటిరెడ్డి చొరవ తీసుకోవాలని సూచించారు. తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, ఎండి.యూసుఫ్, పందిరి సతీష్ పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం పలు గ్రామాల్లో రూ.10.37కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు.పొల్లెపల్లిరాంనగర్ లో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులకు,ప్రశాంత్ పూరి తాండలో రూ.20లక్షల గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేసిన ప్రారంభోత్సవం, మాదనపురం గ్రామంలో రూ.10లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,పాలెంతాండలో రూ.రూ.22లక్షల అభివృద్ధి పనులకు, చాకలిశేరిపల్లి గ్రామంలో రూ.32.60లక్షల అభివృద్ధి పనులకు, తకళ్లపల్లి గ్రామంలో రూ.15లక్షల అభివృద్ధి పనులకు, తొట్టిగడ్డ తాండలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు,యం.మల్లెపల్లి గ్రామంలో రూ.52.60లక్షల అభివృద్ధి పనులకు, కిస్తారాయినిపల్లి గ్రామంలో రూ.65.99లక్షల అభివృద్ధి పనులకు, కుర్మంపల్లి గ్రామంలో రూ.39.59లక్షల అభివృద్ధి పనులకు, వర్కల గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు,హరిజనపురం గ్రామంలో రూ.75.97లక్షల అభివృద్ధి పనులకు,గడియగౌరారం గ్రామంలో రూ.59లక్షల అభివృద్ధి పనులకు,నరసల్లి గ్రామంలో రూ.1.97కోట్లతో చేపడుతున్న పడుతున్న బిటిరోడ్డు పనులకు శంకుస్థాపన,తిరుమలపురం గ్రామంలో రూ.42లక్షల అభివృద్ధి పనులకు, ఉప్పరపల్లి గ్రామంలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు,నెల్వలపల్లి గ్రామంలో రూ.2కోట్ల అభివృద్ధి పనులకు, తిరేడు గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు, దెన్య తండాలో రూ.45లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమగ్రశిక్షలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

సమగ్ర శిక్షలో అన్ని విభాగాలలో 15 ఏండ్లనుండి పనిచేస్తున్న 22000 వేల మందిని రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ కోరారు.ఆదివారం జిల్లా కేంద్రం లో నిర్వహించిన పీఆర్టీయూ సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లకు వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు.ఇప్పటివరకు కనీస వేతన స్కేల్ ఇప్పించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు, జలగం లింగయ్య, మామిడి సైదయ్య, రాంబాబు, కట్టా రాజు, లక్ష్మీనారాయణ,కేజీబీవీ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

కేసీఆర్,కేటీఆర్,జీజేఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం

నవతెలంగాణ-సూర్యాపేట

తాను కలలో కూడా ఊహించని విధంగా సూర్యాపేటకు ఐటీ హబ్ రావడం పట్ల యువత ఆనందం వ్యక్తం చేస్తుంది.సూర్యాపేటకు వైద్యం తెచ్చి ఇంటి పట్టునే నే ఉండి ఉద్యోగాలు చేసుకునే విధంగా ఐటి హబ్ తెచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి లకు యువతీ, యువకులు నీరాజనం పలుకుతున్నారు. నేడు సూర్యాపేటలో ఐటీ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్‌రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొన్న మధు నాయుడు, దాసరి అరుణ్, మండాది గోవర్దన్, రామచంద్రారెడ్డి, సాయి, సంపత్, మహేష్, బన్నీ, సుమలత, శివరాంరెడ్డి, బిందు, రిషి, రంజిత్, వర్షిత్, కృష్ణ కుమార్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎన్నికల సమయంలో అర్హత గల ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా వయోవృద్ధులు బాధ్యతగా వ్యవహరించాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం సీనియర్ సిటిజన్ డే సందర్భంగా పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అల్లావుద్దీన్, ఓరుగంటి సత్యనారాయణ, సంతోష్ ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

స్వచ్ఛత హి సేవాలో భాగంగా మండలంలోని గాజుల మల్కాపురం గ్రామంలో అక్టోబర్ 2వా తేదీ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ధనమ్మ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన వీధులలో ఉన్న పిచ్చిచెట్లను తొలగించి, రోడ్లను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు సొంటి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ గుండు కిరణ్, గ్రామస్థులు బెల్లంకొండ డాంగే, బండి సుధాకర్‌రెడ్డి, బద్రి, బక్కయ్య,



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకుగాను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న భోజన ఏజెన్సీ మహిళా సంఘాలు పుస్తెలతాడు తాకట్టు పెట్టిన మధ్యాహ్న భోజనం కోసం కావలసిన సరుకులు తెచ్చేందుకు సేటు దగ్గర తెచ్చిన అపు తీరలేదని నార్కట్‌పల్లి పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1 ఒకటిలో పనిచేస్తున్న పుల్లెంల లలిత ఆవేదన వ్యక్తం చేస్తుంది.

- ఇబ్బందుల్లో మధ్యాహ్నభోజన కార్మికులు

ఎనిమిది నెలలుగా అందని మధ్యాహ్న భోజన బిల్లులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేందుకు కూరగాయలు, పప్పు, నూనె, ఇతర సరుకులు సమకూర్చుకునుందుకుగాను చెల్లించాల్సిన బిల్లులు గత ఎనిమిది నెలలుగా రావడం లేదు. ప్రతి విద్యార్థికి ఆరోగ్యం అందించాలని ఉద్దేశంతో వారానికి రెండు రోజులు అందిస్తున్న కోడిగుడ్ల బిల్లులు. పది నెలల నుంచి రావడం లేదు. నెలకు రూ.1000 వేతనం సైతం ఏడు నెలల నుంచి పెండింగ్లో ఉంది. బంగారు తెలంగాణలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండిపెట్టి పనిచేసే కార్మికులు మాత్రం ఇంటిల్లిపాది పసులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క ఏజెన్సీకి మధ్యాహ్న భోజన ఏజెన్సీకి లక్ష రూపాయలు పైన అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాలుగో రోజుకు చేరిన మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఎంపీడీవో కార్యాలయం ఎదుట న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెను చేపట్టారు.ఈ కార్యక్రమంలో సునీత, లలిత, జుబేరా, అండాలు, పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిచింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరవదిక సమ్మె ఆదివారానికి నాలుగో రోజు చేరింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతూ ప్రకటించిననాటి నుండి జీవో, ఎంఎస్, నెం. 8 ప్రకారం ఏరియర్స్‌తో సహా చెల్లించి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మెనుకు, ఉదయం టిఫిన్ కు బడ్జెట్ కేటాయించాలనీ,.మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని పేర్కొన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి. అవసరమైన గ్యాస్ ను సబ్సిడీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల తదితరు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



భూపాల్‌రెడ్డికి బీఫాం విషయంలో పునరాలోచన చేయాలి

- నాకు టికెట్ ఇస్తే ధర్మ భిక్షం చరిత్రను పునరావృత్తం చేస్తా
- విలేకర్ల సమావేశంలో పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆగడాలు మితిమీరిపోయాయని, బీఆర్ఎస్ పార్టీ నుండి భూపాల్‌రెడ్డికి టికెట్ ఇచ్చి పార్టీని ఆగం చేయొద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ కేసీఆర్, కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల కాలానికే భూపాల్‌రెడ్డి హృదయంలో అహంకారం, ప్రజల పట్ల నోటి దురుసు పెరిగిపోయిందని ఆరోపించారు. అధికారం ఆవహించి అధికార పార్టీ నేతలనే చీదరించుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. నల్లగొండ పట్టణానికి వందల కోట్ల నిధులు కేటాయించినా ఏ ఒక్క కౌన్సిలర్‌కు కూడా చిన్న కాంట్రాక్టు ఇవ్వని దుస్థితి భూపాల్‌రెడ్డిదని ఆరోపించారు. సొంత పార్టీ కౌన్సిలర్లను పక్కనపెట్టి పక్క పార్టీ కౌన్సిలర్ల వార్డులకు నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్ స్వంత పార్టీ కౌన్సిలర్‌లను పక్కన బెట్టి ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వారి సామాజిక వర్గానికి ప్రధాన కౌన్సిలర్సుతోను కలిసి నల్లగొండ సంక్షేమంలో కాస్తో కూస్తో జరుగుతున్న అభివృద్ధిలో సొంత పార్టీ కౌన్సిలర్లకు భాగస్వామ్యం లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. మరికొంతమంది రెవిన్యూ ఇతర అధికారులతో కుమ్మక్కై రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఆయన అభివృద్ధి చెందుతూ, అధికార పార్టీ కౌన్సిలర్లకు పంగ నామాలు పెట్టాడో లేదో మంత్రి కేటీఆర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని విజ్ఞప్తిచేశారు. నియోజకవర్గంలో ఇద్దరు ఇద్దరు జెడ్పీటీసీలు ఉంటే ఇద్దరిని నోటికి ఎంత వస్తే అంత దూషించడమే తప్ప ఏనాడు గౌరవించలేదన్నారు. కేసీఆర్ అభివృద్ధి చేస్తుంటే, భూపాల్‌రెడ్డికి నియోజకవర్గంలో ఎందుకు ఆదరణ తగ్గిపోతుందో కేటీఆర్ ఆలోచన చేయాలన్నారు. భూపాల్‌రెడ్డి మీద స్వంత పార్టీ వారికే లోలోపల తీవ్రమైన వ్యతిరేకత ఉన్న విషయాన్ని కేటీఆర్ గమనించాలని కోరారు. కేటీఆర్ వంద సర్వేలు చేయించండి, సర్వే చేయించాకే ప్రజల మద్దతు ఎవరికైతే ఉంటుందో వారికి బీఫామ్ ఇవ్వాలన్నారు. కేటీఆర్ బీ ఫాం ఇవ్వకున్నా ప్రజా ఆశీస్సులతో ప్రజా క్షేత్రంలో పోటీలో ఉంటానని తెలిపారు. ధర్మ బిక్షం చరిత్రను వంధశాతం నల్లగొండ నియోజకవర్గంలో పునరావృతం చేస్తానని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవాలి

- రూ.25 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆపదలో ఉన్న తోటి కార్మికులను ఆదుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి నవాబ్ కోరారు. అప్పి ఆటో యూనియన్ సభ్యుడు కత్తుల గిరి అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి కార్మికులు తమ వంతు సహాయంగా విరాళాలు 25వేలు సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవడం తోటి కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఒకరికి ఒకరు సహాయ పడడం వల్ల స్నేహం బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు షేక్ సలీం, ఇస్మాయిల్, జహంగీర్, కోటయ్య ఆకుల శీను, గౌస్, గిరి, చారి, ముళ్లగిరి వెంకన్న, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుల దినోత్సవం


నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ, ఎంజీయూ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన, సన్నాహక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ వృద్ధుల జనాభాతో పాటు సమస్యలు సైతం నానాటికి పెరుగుతున్న దృష్ట్యా సమాజాన్ని సమాయత్తం చేసే మానవ వనరులు సైతం అదే స్థాయిలో పెరగాలన్నారు. దేశంలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులు రాబోవు దశాబ్దంలో 20శాతంకు పెరగనున్న నేపథ్యంలో ఆ సవాళ్లను ఎదుర్కొనుటకు సమగ్ర ప్రణాళిక కార్యాచరణ అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సైదులు, డాక్టర్ ఆనంద్, హరికిషన్,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల ప్రయివేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ నూతన కార్యవర్గంను మండల కేంద్రంలో ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బోడ వెంకన్నగౌడ్, బెల్లీ దశరథ, బట్టపోతుల అజయ్‌కుమార్, అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు దబ్బేటి కనుకరావు, బతిని రవి, ప్రధాన కార్యదర్శి పగడాల రఘు, సహాయ కార్యదర్శి పాపిట్ల సత్తిరెడ్డి, రావుల రంగయ్య కోశాధికారి కొప్పు అంజన్ కుమార్ గౌడ్ ప్రచార కార్యదర్శి దార వెంకన్న ఆర్గనైజర్ పోగుల వీరబాబు జీడిమెట్ల చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



జీవో 142 రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

వైద్య, ఆరోగ్య శాఖలో హేతుబద్ధీకరణ పేరుతో డిప్యూటీ డీఎంహెచ్.ఓ కార్యాలయాల ఎత్తివేత, సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఎంఎస్ 142ను రద్దు చేయాలని 142 జీవో రద్దు జిల్లా కమిటీ ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ 142 జీవోతో వైద్య ఆరోగ్యశాఖ ఉనికి కోల్పోతుందన్నారు. ప్రజల ఇంటి ముంగిటకు ఆరోగ్య సేవలందిస్తున్న శాఖను నిర్వీర్యం చేయడం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, యాతాకుల మధుబాబు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ ధర్మతేజ డాక్టర్ నవ్య, ముక్కా శ్రీను, మహేష్,కృష్ణ, శైలజ,ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి, ఇందిరా, రాగ సుధా, మంగ,మహేశ్వరి, కల్యాణి, కల్పన, కనకదుర్గ,వెంకటనారాయణ, సురేంద్ర ,రాము,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య సతీమణి 13వ వార్డు కౌన్సిలర్ రేణుక వందలాదిమంది తన అనుచరులతో జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కమటం శోభాబాయ్ ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరింది. ఈ సందర్భంగా రేణుకను ప్రవీణ్‌కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీనులకు రాజ్యాధికారం కావాలన్నా సంక్షేమ పథకాలు అర్హులకు అందాలన్న రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో ముందుకెళ్లాలని సూచించారు.



జిల్లా ఏర్పాటులో ఉన్న ఆటంకాలేంటి?

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల కంటే మిర్యాలగూడకు జిల్లాగా ఏర్పాటు చేసే సందర్భంలో ఉన్న ఆటంకాలు ఏంటో ప్రభుత్వం బహిర్గతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మెన్ సీడీ.రవికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ప్రశ్నించారు. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలోని ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన నిరవధిక నిరాహార దీక్షలను వారు ప్రారంభించి మాట్లాడారు. కనీస అర్హతలు, అవకాశాలు, వనరులేని వాటిని జిల్లాగా చేశారని మిర్యాలగూడను ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రస్తుత ఎమ్మెల్యే భాస్కరరావు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మిర్యాలగూడ జిల్లాగా ప్రకటింపచేయకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా ఏర్పాటు విషయంలో ప్రస్తుత ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాబోయే రోజుల్లో అధికారంలో రానున్న కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ జిల్లాను ప్రకటిస్తుందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా సాధన ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపి ఉద్యమంలో పాల్గొంటుందన్నారు. దీక్షలో కూర్చున్న వారిలో డాక్టర్ జాడి రాజు మాడుగుల శ్రీనివాస్, నగేష్ ,జోసెఫ్, దాశరాజు జయరాజు, దుర్గయ్య,బంటు కవిత, దానావత్ ఉషా నాయక్, వజ్రగిరి అంజయ్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, సైదులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్, డాక్టర్ రాజు, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్,బాబురావు,మధు, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్, అంజయ్య, దాశరాజు జయరాజు, సైదులు, జనమైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్, పాల్గొన్నారు.



'సామాజిక అసమానతలు రూపుమాపాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

సామాజిక అసమానతలు రూపుమాపుటకు బంజారా మహిళ సొసైటీ కృషి అభినందనీయమని మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ తెలిపారు. ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం నందు గణితము, భౌతిక శాస్త్రము ఆంగ్లం ఫౌండేషన్ కోర్సును, ప్రభుత్వ బాలికల వసతి గృహం నందు 20 మంది గిరిజన బాలికలకు స్టడీ చైర్స్‌ను బంజారా మహిళా సొసైటీ చైర్మెన్ డాక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాజంలో సామాజిక ఆర్థిక అసమానతలు రూపుమాపుటకు గిరిజన విద్యార్థుల విద్యా స్థాయిని పెంచుటకు డాక్టర్ ఆనంద్ ఎన్జీవో ఆర్గనైజేషన్ ద్వారా కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. బంజారా మహిళా సొసైటీ చైర్మెన్ డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాలలో నివసించే విద్యార్థులు వసతి గృహాలలో ఆశ్రయం పొందుతున్నారని,వారిలో గణితం భౌతిక శాస్త్రం ఆంగ్లంపై భయాన్ని పోగొట్టి ఆసక్తిని పెంచుటకు ఫౌండేషన్ కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యాశాఖ అధికారులు సంక్షేమ అధికారులు సహకరించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్, ట్యూటర్లు రత్నకుమార్ నాగేందర్ రవికుమార్ ఇసి గోపాల్ పాల్గొన్నారు.



శిథిలావస్థలో చండూరు ప్రభుత్వాస్పత్రి

నవతెలంగాణ-చండూరు



ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ ఆస్పత్రి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. చండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి శిథిలావస్థకు చేరింది. గోడలు, పైకప్పు పెచ్చులూడుతూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలీక అటు సిబ్బంది, ఇటు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అడుగు భాగం కుంగిపోయి గుంతలమయమైంది. పర్నీచర్ కూడా పూర్తిగా తుప్పుపట్టింది. వైద్య సిబ్బంది ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతూ, తప్పని పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు. కొన్నేళ్లుగా మరమ్మతులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయింది. ఆస్పత్రి పట్టణానికి దూరంగా ఉండటంతో చీకటిపడితే పాముల బెడద లేకపో లేదు. బండలు కిందికి కుంగిపోవడంతో పాములు, ఇతర కీటకాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. చండూరులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పలు సందర్భాల్లో తెలిపిన కొత్త ఆస్పత్రి నిర్మాణం పేరుతో ప్రస్తుత ఆస్పత్రికి మరమ్మతు చేయకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి మరమ్మతుల కోసం ఐదు నెలల క్రితం రూ.68లక్షలు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయి. కానీ భవనాన్ని పరిశీలించిన జిల్లా స్థాయి ఇంజనీరింగ్ విభాగం, ఉన్నతాధికారులు, భవనం పూర్తిగా దెబ్బతిని ఉండటంతో మరమ్మతులు చేసినా ప్రయోజనం ఉండదని కొత్త భవనాన్ని నిర్మించాలని అంచనాలు వేసినట్లు అధికారులు వెల్లడించారు. దీనిపై వైద్యాధికారి రాజును వివరణ కోరగా ఉన్నతాధికారులకు నివేదిక పంపామన్నారు.

30 పడకల ఆస్పత్రి నిర్మించాలి

జెరిపోతుల ధనుంజయగౌడ్ (సీఐటీయూ చండూరు మండల కన్వీనర్)



చండూరు ప్రభుత్వ ఆస్పత్రికి రోగులు ఎక్కువగా వస్తున్నారు. ఆస్పత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కింది భాగం కుంగిపోయింది. రోగులు ఆస్పత్రికి వెళ్లాలంటే భయపడుతున్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఆస్పత్రిని త్వరగా నిర్మించి రోగులకు నాణ్యమైన 24 గంటల వైద్య సేవలు అందించాలి. హాస్పిటల్లో సిబ్బందిని పెంచాలి.



ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత అవసరం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని కామినేని వైద్య, విద్యా కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి సుధీర్ బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో , ప్రాథమిక పాఠశాల ఆవరణలో, ఆదివారం స్వచ్ఛభారత్ పురస్కరించుకొని ఆ కళాశాల వైద్య విద్యార్థులచే శ్రమదానం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్య విద్యార్థులు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్గా బాలకృష్ణ, శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ, ప్రొఫెసర్ డాక్టర్ బాలరాజు, కళాశాల సిబ్బంది ఓం ప్రకాష్ గోపాల్ నరేష్, దేవస్థాన సిబ్బంది శంకర్, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



'నాణ్యమైన వైద్యంతోనే ఆరోగ్యమైన జీవనం'

నవతెలంగాణ-నిడమనూరు

నాణ్యమైన వైద్యం అందినపుడే ఆరోగ్యమైన జీవనం ఉంటుందనీ ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్వర్యంలో జిల్లా వైద్యశాఖ మిర్యాలగూడ అపోలో రిచ్ ఆస్పత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నిరుపేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. అనంతరం బుసిరెడ్ది ఫౌండేషన్ అధ్వర్యంలో వైద్య శిబిరానికి హాజరైన డాక్టర్లను సన్మానించి సుమరు ఐదు వందల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రుద్రక్షి నర్సింహ, గొల్లపల్లి అఖిల్, గొల్లపల్లి ప్రభాకర్, అపోలో రిచ్ వైద్యులు డాక్టర్ విజయేందర్, ఝాన్సి లక్ష్మి బాయ్, బలనార్సింహ, శ్రీకృష్ణ, బీఈడీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

దీక్ష విరమంపజేసిన మారం శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లా సాధన సమితి అధ్వర్యంలో చేపట్టిన జిల్లా సాధన రిలే నిరాహారదీక్షలు మొదటి రోజు ఆదివారం మున్సిపల్ కాంప్లెక్స్ లో విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్ విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో దశరథ్ నాయక్, మాడగుల శ్రీనివాస్, జయరాజు, బొప్పని నగేష్,జోసెఫ్, హుష్యు నాయక్, అంజయ్య, సైద తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి ప్రధాని కృషి

నవతెలంగాణ-నకిరేకల్

దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి అభినందనీయమని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కడపర్తి గ్రామంలో పల్లె ప్రజలకు బీజేపీ పథకాలు అనే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దళితులందరికీ దళిత బంధు పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బీపంగి జగజీవన్ రామ్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా డాకయ్య, ముడుసు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



'కార్యకర్తల్ని కాపాడడం కోసమే నా కుమారుడు పోటీ'

నవతెలంగాణ-త్రిపురారం

నాగార్జున సాగర్ ప్రజలు తనను 40 ఎండ్లుగా కాపాడుతూ వస్తున్నారు...వారిని కాపాడడం కోసం తన కుటుంబం నుండి జై వీర్‌రెడ్డిని ఈ ఎన్నికలలో దించుతున్నట్లు మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. ఆదివారం త్రిపురారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జానారెడ్డి ఆయన కుమారుడు జైవీర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. త్రిపురారం మండలం మునగ బావిగూడెం, కామా రెడ్డిగూడెం గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుండి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ మోసపూరిత ప్రకటనలతో మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తాను అని చేయలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ ప్రజలకు తన మీద ప్రేమాభిమానాలు తగ్గలేదు అని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేలా చూడాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షుడు బిట్టు రవి, జిల్లా కార్యదర్శి అల్లంపల్లి జానయ, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి, నర్సి, పీటీ.రవి, పాండు, కోఆప్షన్ మెంబర్ హుస్సేన్, పొలగాని సైదులు, పద్మ, హనుమయ, అశోక్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మాడ్గులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకు చెందిన 50 మంది కార్యకర్తలు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీ లోనికి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలు ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేబడుతున్న కార్యక్రమాలకు చూసి ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు, నేతలు బీఆర్ఎస్ వైపు పరుగులు పెడుతున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని, కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా గుర్రప్పగూడెం గ్రామానికి ఇప్పటి వరకు 19 కోట్ల 18 లక్షల 74 వేల 192 రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిలుట్ల బాబాయ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ మోసినలి, మోహన్ దాస్, దామోదర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దేవిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగరాజు, ఎం.డి షోయబ్ పాల్గొన్నారు.

ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నార బోయిన శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు కంభంపాటి నరసింహ పాల్గొన్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా బెల్లి యాదయ్య, అధ్యక్షునిగా బరాల స్వామి, ఉపాధ్యక్షులు కడారి వెంకన్న, నీలకంఠం లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల శివ, కోశాధికారి ఎస్కే గౌస్ పాషా, సహాయ కార్యదర్శిగా జడల మహేష్, వైరాల రాహుల్, కోసనం శేఖర్, ప్రచార కార్యదర్శిగా ఉండ్రాతి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా చికిలం మెట్ల మహేష్, ఐత రాజు సురేష్, చింతల అశోక్ లను ఎన్నుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నామనాయక్ తండా గ్రామానికి చెందిన వద్య దీక్షిత తల్లిదండ్రులంతో పాటు వారం రోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. బీజేపీ గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గాయపడిన చిన్నారి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం బీజేపీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, కత్తి రవీందర్‌రెడ్డి ద్వారా ఆదివారం 50వేల రూపాయలు పంపించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి పీఏసీఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, మండల నాయకులు నారాయణరెడ్డి, సందీప్, రాజేందర్ నాయక్, సందీప్, శంకర్ నాయక్, పరుషు రాం నాయక్, గోవింద్ నాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నేడు రాష్ట్ర మున్సిపల్,ఐటి శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా యన్.జి కళాశాల లో ఏర్పాటు చేస్తున్న ప్రగతి నివేదన సభ ప్రాంగణాన్ని,అన్నపర్తి బెటాలియన్ నందు హెలిప్యాడ్ భద్రతా ఏర్పట్లను ఆదివారం జిల్లా ఎస్పీ అపూర్వరావు పరిశీలించారు. అనంతరం అధికారులకు భద్రతా ఏర్పట్లపై లక్ష్మిగార్డెన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో తగు సలహాలు, సూచనలు అందజేశారు. ఐటీ హబ్, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలు, శంకుస్థాపనకు, ప్రగతి నివేదన సభకు వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ట్రాఫిక్ డైవర్షన్, సభ ప్రాంగణాన్ని వచ్చేవారి పార్కింగ్ తదితర అంశాలపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. మంత్రి పర్యటన సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డీఎస్పీ శ్రీదర్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డీసీఆర్‌బీ డీఎస్పీ సైదనాయక్, డీటీసీ డిఎస్పీ విఠల్‌రెడ్డి, సిఐ ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నారాయణపురం కుమ్మరి సంఘం నూతన కమిటీని అదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సిలువేరు నరసింహ, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు వెంకటేశం, కోశాధికారిగా చిలువేరు సైదులు, సహాయ కార్యదర్శిలుగా చికువీరు బిక్షం, చిలువేరు బుగ్గ రాములు, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి యాదయ్య, కార్యవర్గ సభ్యులుగా చిలువేరు సాయిబాబా, చిలువేరు జంగయ్య, చిలువేరు కృష్ణ, బొడ్డుపల్లి శేఖర్, బొడ్డుపల్లి లోకనాథం, గౌరవ సలహాదారులుగా చిలువేరు పెంటయ్య, చిలువేరు బిక్షమయ్య, చిలువేరు ముత్యాలు, చిలువేరు నారాయణ లతో పాటు 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

తెలంగాణ చూపు నకిరేకల్ వైపు

- వీరేశంను భారీ మెజార్టీతో గెలిపించండి
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్రమంతా నకిరేకల్ నియోజకవర్గం వైపు చూస్తుందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేముల వీరేశమును భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ తనకు నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాలు రెండు కండ్లు అని పేర్కొన్నారు. కొత్త, పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తానన్నారు. వీరేశం ఉద్యమకారుడని, మనమందరం కలిసికట్టుగా గెలిపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కోమటిరెడ్డి సూచన మేరకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. ఆయన నాయకత్వంలో ఆయన సూచనల మేరకు పనిచేస్తానని పేర్కొన్నారు. మొదటినుండి పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరిని కాపాడుకుంటానని తెలిపారు. పోరాట స్ఫూర్తి ఉన్న నాయకులతో కలిసి నడుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి కార్యక్రమం కోమటిరెడ్డి సూచన తోటి నిర్వహిస్తానని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డికి కాంగ్రెస్ మైనారిటీ కమిటి సవాల్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణలో బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం లు ఒకటేనని, భువనగిరి నియోజకవర్గంలో మైనార్టీలకు చేసిన అభివృద్ధి ఏంటో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి నిరూపించడానికి సిద్ధమా..? బీఆర్ఎస్ దగాను నిరూపించడానికి మేము సిద్ధమని, దమ్ముంటే భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో రచ్చబండకు రావాలని యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణ కాంగ్రెస్ మైనారిటీ కమిటీ సభ్యులు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆదివారం భువనగిరి పట్టణ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన నాటినుండి మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదనారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు చేపడుతుందని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలన్నింటిని తమ బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకే కట్టబెడుతుందని వారు మండిపడ్డారు. తెలంగాణలోనే భువనగిరిలో ఉన్న ఈద్గా తొలి స్థానంలో ఉందని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయం చేసుకుంటూ భువనగిరి పట్టణంలో లని మైనారిటీలలో గొడవలను సృష్టిస్తుందని వారన్నారు. మైనారిటీలకు షాదీ ముబారక్ అందజేస్తున్నామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో మొదలు కాంగ్రెస్ పార్టీనే మైనార్టీల సంక్షేమాన్ని కోరుకుందని తెలిపారు. మైనార్టీల పండుగలకు ప్రభుత్వమే నిదిలిస్తుందని ఆ నిధులతో మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కి మైనారిటీలపై ఏమాత్రం ప్రేమ లేదనారు. మైనార్టీల ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరై గొప్పలు చెప్పుకోవడం కాదు చిత్తశుద్ధి ఉంటే పూర్తిస్థాయిలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క మైనార్టీ కుటుంబానికి సంక్షేమ పథకాలన్నీ అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రషీద్ హుస్సేన్, ఎం డి షరీఫ్, యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు ఎం డి అవేస్ చిస్తీ, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి మజార్, కౌన్సిలర్ సలావుద్దీన్, ఎండి ఆబిద్ అలీ,ఎండి ఇసాక్, ఎండి అఫ్రోజ్, ఎండి సమీర్ , ఎండి హుస్సేర్ లు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమం కోసం చర్యలు

- నల్లగొండలో డే కేర్ సెంటర్ ఏర్పాటు
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వయోవృద్ధుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు.నల్గొండ పట్టణంలో ప్రత్యేకంగా డే-కేర్ సెంటర్ ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సనదర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వయోవృద్ధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధుల సమస్యలపై డివిజనల్ స్థాయిలో ఇప్పటికే మూడు ట్రిబ్యునల్ ఉన్నాయి. అదనంగా చండూరు డివిజన్ ఏర్పాటు అయినందున వయోజన సంక్షేమానికి ఆర్డిఓ ల స్థాయిలో ప్రత్యేక ట్రైబునల్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. వయోవృద్ధుల సమస్యలను ముఖ్యంగా భూ సంబంధిత విషయంలో తలెత్తుతున్నాయని అన్నారు. వయవృద్ధులు కూడా తమ ఆడ, మగ పిల్లలు విషయంలో తార తమ్యా భేదాలు లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వయోవృద్ధులు తమ పిల్లలకు భూ పంపిణీ చేసేటప్పుడు తమ పోషణ భారం కూడా పిల్లలదే అనే నిబంధన మేరకు భూ పంపిణీ చేయాలన్నారు. ఒకవేళ ఆ నిబంధనను పాటించకపోతే అధికారులు తగిన చర్యలు తీసుకొని న్యాయం చేస్తారని ఆయన తెలిపారు.మూడు నెలలకొకసారి జిల్లా స్థాయి వయో వృద్ధుల కమిటీ సమావేశం నిర్వహిస్తామని,డివిజన్ కేంద్రం లలో రాజీ అధికారులను నియమిస్తామని అన్నారు. వయోవృద్ధులకు ఏర్పాటు చేసే డే కేర్ సెంటర్లను కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అందులో భాగంగా ఒక డాక్టర్ ను ఏర్పాటు చేస్తామని, ఫిజియోథెరపీ, టీవీ, ఇండోర్ ఆట వస్తువులు క్యారమ్, చేస్, మొదలగునవి అందిస్తామని ఆయన తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని లేవలేని స్థితిలో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉందని, దానిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో భాగంగా వయోవృద్ధులు, అంగవైకల్యము, మహిళలకు ప్రత్యేకంగా క్యూలైన్స్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం 80 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ప్రకటించినందున ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం చూడాలనీ ఆదేశ సూత్రాలలో పేర్కొన్నారు. అందులో భాగంగా వృద్ధుల సంక్షేమం, పోషణకు అన్ని వర్గాల వారు సహకరించాలన్నారు. పిల్లలు లేనిచో దగ్గర బంధువులు పోషించాలన్నారు. వృద్ధాప్యంలో ఆశ్రమాలలో వదులుతున్నారు. ఇది ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. కావున వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వారి సంక్షేమానికి, పోషణకు తోడ్పాటున అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వయోధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ, మన జిల్లా కలెక్టర్ గారికి వృద్ధులంటే ఎనలేని గౌరవం అన్నారు. ఏ జిల్లాలో పనిచేసిన వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు ప్రారంభించిన ఘనత కలెక్టర్ కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లికార్జున్, ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి నాగిరెడ్డి, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగిరాకే అభివృద్ధి పరుగులు తీసింది

- ఎమ్మెలే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగిరాకే అభివృద్ధి పరుగులు తీసింది.. గత పాలకుల నిర్లక్ష్యంతో 20ఏండ్ల నుండి నల్లగొండ గోసవడ్డది.. కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకొని ఇచ్చిన మాట ప్రకారం అందమైన పట్టణంగా తీర్చిదిద్దారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు నల్లగొండలో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలు పర్యటిస్తారని, ఐటీ హబ్‌తో పాటు 913 కోట్ల అభివృద్ధి పనులను మంత్రులు ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో నల్లగొండ నియోజకవర్గం ఊహకందని విధంగా అభివృద్ధి జరిగిందని వివరించారు. గతంలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే.. ఐటీ హబ్, మెడికల్ కాలేజీ తెస్తా అని ప్రజలను మోసంచేసిండు. బత్తాయి, జ్యూస్ మార్కెట్‌లను ఏర్పాటు చేస్తానని ఓట్లు వేయించుకొని ప్రజలను విస్మరించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి యూజీడీ పనుల కోసం మంజూరైన 53 కోట్ల రూపాయలను కూడా ఖర్చు చేయలేని అసమర్థుడు అని విమర్శించారు. తాను గెలిచిన తర్వాత నల్లగొండలో ఐటీ హబ్, మెడికల్ కాలేజీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24 గంటలు భగీరథ తాగు నీటి పైపు లైన్‌లను అన్ని పూర్తి చేశానని తెలిపారు. దేవాలయం లాంటి ఎన్జీ కళాశాలలో 36 కోట్లతో కాలేజీని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. 110 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం నిర్మాణం జరుగుతుందని, నల్గొండ నలు వైపులా రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నేడు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూడా ప్రారంభిస్తున్నమని, 234 కోట్లతో ఉదయ సముద్రం, కేబుల్ బ్రిడ్జి, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, ఆలయాల అభివృద్ధి, కళాభారతి నిర్మాణంకు నేడు శంకుస్థాపనలు జరుగుతాయని పేర్కొన్నారు. ఐటీ హబ్ ఏర్పాటుతో యువత ఆనందోత్సాహాలతో సంతోషంగా ఉన్నారని గ్రామీణ యువతకు ఐటీ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. మొత్తం 1,350 కోట్ల రూపాయలతో 55 రకాల పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లను నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ నాయకత్వంలో నల్లగొండ నియోజకవర్గంలోని గ్రామాలు పట్టణలుగా, పట్టణంగా ఉన్న నల్లగొండ నగరంగా మారుస్తానని తెలిపారు. నేడు సాయంత్రం పట్టణంలోని ఎన్జీ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నల్గొండ ప్రగతి నివేదన సభలో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలు పాల్గొంటారని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నల్లగొండలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధి మాత్రమే తన ఎజెండా అని తెలిపారు. అభివృద్ధి కొనసాగలంటే నల్లగొండ గడ్డపైన మరోసారి గులాబీ జెండా ఎగరేయాలని కోరారు. సేవకునిగా మరొకసారి అవకాశం ఇవ్వండి.. కేసీఆర్ నాయకత్వంలో నల్లగొండను మరింత ముందుకు తీసుకుపోతానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

నవతెలంగాణ-చౌటుప్పల్

నవసమాజ నిర్మాణ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని ఆకాశ్ ప్రజా ఫౌండేషన్ ఛైర్మన్ దుబ్బాక ఆకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ మేధ జూనియర్ కళాశాల ఆవరణలో ఆకాశ్ ప్రజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రయివేట్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 మంది ప్రయివేట్ ఉపాధ్యాయులను సన్మానించినట్టు తెలిపారు. వారితో మొక్కలు నాటించారు. ఒక పౌరుని పురోభివృద్ధి ఉపాధ్యాయునిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఒక వ్యక్తి భవిష్యత్తు నిర్మాణం కోసం తన జీవితాన్ని అర్పించే మహొన్నత వ్యక్తి ఉపాధ్యాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రయివేట్ టీచర్ల సంఘం అధ్యక్షులు కానుగు సతీశ్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గుణమోని అయిలయ్య, కోనేటి నరేశ్, ధీరావత్ నాగు, వెంకటేశం, ముత్యాలు, బ్రహ్మాచారి, నాగమణి, శిల్ప, శ్రీదేవి, సరోజ, రంగయ్య, కృష్ణ, స్టీవెన్, శారద, మాలతి, అనిత, జ్యోతి, శ్రీలత, కవిత, సత్యనారాయణ, నర్మద, నజ్మాబేగం, శిరీష, ఆకాశ్ ప్రజా ఫౌండేషన్ డైరెక్టర్లు నాగరాజురెడ్డి, శంకర్, శివ, జంగారెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

మేరు కులస్తుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పట్టణ మేరు కులస్తుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మేరు జేఏసీ నాయకుడు మునగాల రాము తెలిపారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా సింగ్ కృష్ణ మేరు, ఉపాధ్యక్షులు డికొండ ప్రసాద్, కార్యదర్శి ఆదిమూలం వేణు, కోశాధికారి పానుగంటి రవి ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. అధ్యక్షులు సింగు కృష్ణ మాట్లాడుతూ మేరు బంధువులు ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్నందుకు శక్తివంచన లేకుండా మేరు కులస్తుల అభివృద్ధికి తోడ్పడతానని, అలాగే ప్రభుత్వ ఫలాలు ప్రతి మేరు కులస్తులకు అందేలాగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మేరు కులస్తులను గుర్తించి ప్రభుత్వపరంగా కుట్టు పనులు మేరు కులస్తులకే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జాతీయస్థాయి బ్యాడ్మింటన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టంగుటూరి సాయితేజను, ఉత్తమ ఉపాధ్యాయులుగా బిరుదు పొందిన తాళ్ల రమేష్‌ను, సరిహద్దుల్లో దేశసేవ చేసి ఉద్యోగ విరమణ పొందిన ఆర్మీ దోమకొండ సుధాకర్, ఆర్మీ పానుగంటి రవి లను తెలంగాణ రాష్ట్ర మేరు జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మేరు గౌరవాధ్యక్షులు గుంటి శివయ్య, దోమకొండ సుధాకర్, తాళ్ల వసంతం, సింగు విష్ణు, మేడిగ సంతోష్, మునగాల శ్రీను, సింగు వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.